## విలేఖరులు కావలెను



తెలుగు రాష్ట్రాల్లో అన్ని జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా టుడే తెలంగాణ తెలుగు దినపత్రికకు రిపోర్టర్లు కావలెను. అనుభవం ఆసక్తి గలవారు సంప్రదించండి

98665 32777

todaytelangananews6@gmail.com

www.todaytelangananews.com



# TO-DAY TELANGANA టుడే తెలంగాణ

Telugu News Paper

తెలుగు దినపత్రిక — నిజం మా నైజం


పంచాంగం - 05 నవంబర్ 2025 - బుధవారం

శ్రీ విశ్వావసు నామ సంవత్సరం
దక్షిణాయనం - శరత్ ఋతువు
కార్తీక మాసం - శుక్లపక్షం
సూర్యోదయం - ఉ. 6:19
సూర్యాస్తమయం - సా. 5:39
తిథి - పౌర్ణమి సా. 6:47 వరకు
తరువాత పాడ్యమి
సంస్కృత వారం - సౌమ్య వాసరః
నక్షత్రం - అశ్విని ఉ. 9:39 వరకు
తరువాత భరణి
యోగం - సిద్ధి ఉ. 11:22 వరకు
కరణం - విష్టి ఉ. 8:43 వరకు, విష్టి ఉ. 8:43 వరకు
వర్జ్యం - సా. 6:01 నుండి రా. 7:25 వరకు
దుర్ముహూర్తం - ఉ. 11:37 నుండి మ. 12:22 వరకు
రాహుకాలం - ఉ. 11:59 నుండి మ. 1:24 వరకు
యమగండం - ఉ. 7:44 నుండి ఉ. 9:09 వరకు
గుళికాకాలం - ఉ. 10:34 నుండి ఉ. 11:59 వరకు
బ్రహ్మ ముహూర్తం - తె. 4:43 నుండి తె. 5:31 వరకు
అమృత ఘడియలు - రా. 2:22 నుండి తె. 3:45 వరకు
అభిజిత్ ముహూర్తం - లేదు


సంపుటి: 3 సంచిక: 43 www.todaytelangananews.com తెలంగాణ / ఆంధ్ర ప్రదేశ్ బుధవారం, నవంబర్ 05 2025 పేజీలు: 8 వెల: రూ. 5/-

Published from , Suryapet, Nalgonda, Khammam, Bhadradri Kothagudem, Hyderabad, Ranga reddy, Nizamabad, Adilabad ,


# సీఎం రేవంత్‌తో జర్మనీ బృందం భేటీ





**హైదరాబాద్, నవంబర్ 4:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం (మంగళవారం) భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ను నేడు నగరంలో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. జీసీసీ ఏర్పాటుకు హైదరాబాద్‌ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్ని రకాల సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ జీసీసీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎంకు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్‌ను ఇన్నోవేషన్ హబ్‌గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని ముఖ్యమంత్రి కోరారు. హైదరాబాద్‌లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థు లకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్‌ను రేవంత్ కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందని ఈ సంద ర్భంగా తెలియజేశారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో ద్వారా పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని జర్మన్ బృందాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. ఈ భేటీలో అమిత దేశాయ్, డ్యుయిష్ బోర్స్ డాక్టర్ క్రిస్టోఫ్ బోమ్, సీఎం స్పెషల్ సెక్రటరీ అజిత్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, పాల్గొన్నారు.

# బస్సును ఢీకొట్టిన టిప్పర్ స్పందించిన డీజీపీ




**హైదరాబాద్, నవంబర్ 04:** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జా గూడ వద్ద జరిగిన బస్సు ప్రమాదంపై పోలీసుల దర్యాప్తులో అన్ని విషయాలు వెల్లడవుతాయని తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ బస్సు ప్రమాదం జరిగిన ప్రదేశాన్ని మంగళవారం ఆయన పరిశీలించారు. అనంతరం డీజీపీ శివధర్ రెడ్డి విలేకర్లతో మాట్లాడుతూ.. టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సును ఢీ కొనడంతో ఈ ప్రమాదం జరిగిందన్నారు. దాదాపు 40 మీటర్లు టిప్పర్ లాక్కెళ్లడంతో ఈ ప్రమాద తీవ్రత పెరిగిందని వివరించారు. ఈ ప్రమాద సమయంలో ఆర్టీసీ బస్సులో రైట్ సైడ్ కూర్చున్న వారు చాలా మంది తమ ప్రాణాలు కోల్పోయారని తెలిపారు.అయితే రోడ్డు మలుపు ఉంది కానీ.. అది యాక్సిడెంట్ అయ్యేంత తీవ్రంగా లేదన్నారు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందని డీజీపీ శివధర్ రెడ్డి పేర్కొన్నారు. ఇక రోడ్డు ప్రమాదానికి గురైన టిప్పర్ కండిషన్‌ను మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నామన్నారు. ఈ ప్రమాదంలో గాయపడిన టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రస్తుతం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని పేర్కొన్నారు.రోడ్డు ప్రమదాలను ప్రభుత్వ పరంగా చూడకూడదని.. ఇది అందరి బాధ్యతగా చూడాల్సి ఉందని ఈ సందర్భంగా ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందంటూ ఆందోళన వ్యక్తం చేశారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల కారణంగానే మరణిస్తున్నారని గుర్తు చేశారు. రోడ్డు మీద డ్రైవ్ చేసే వారు డిఫెన్స్ కండిషన్‌ను అంచనా వేసుకొని డ్రైవ్ చేయాల్సి ఉందన్నారు.రోడ్డు ప్రమాదాలపై వచ్చే నెల నుంచి అవగాహనా కార్యక్రమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. ఈ ప్రమాదాన్ని చేవెళ్ల ఏసీపీ విచారణ అధికారగా దర్యాప్తు చేస్తున్నారని తెలిపారు. ఈ ప్రమాదానికి సంబంధించిన అన్ని వివరాలు త్వరలో వెల్లడిస్తామని డీజీపీ శివధర్ రెడ్డి వెల్లడించారు.

# చేవెళ్ల బస్సు ప్రమాదంపై హెచ్ఆర్సీ విచారణ



**రంగారెడ్డి జిల్లా:** సోమవారం తెల్లారుజామున భారీ విషాద వార్తతో తెలంగాణ నిద్రలేచింది. రంగారెడ్డి జిల్లాలోని చేవెళ్ల పరిధిలో మీర్జాగూడ గేట్ వద్ద జరిగిన ఘోర బస్సు ప్రమాదం.. పెను విషాదాన్ని నింపింది. మితి మీరిన వేగంతో వచ్చి అదుపు తప్పిన టిప్పర్.. బస్సును ఢీకొట్టి దానిపైనే బోల్తాపడింది. ఇక ఆ టిప్పర్‌లో ఉన్న కంకర మొత్తం బస్సులో ఉన్న ప్రయాణికులపై పడటంతో వారు ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనలో బస్సు కుడివైపు మొత్తం నుజ్జునుజ్జయింది. ఈ దుర్ఘటనలో మొత్తం 19 మంది ప్రాణాలు విడిచారు. మరో 25 మంది గాయలతో ఆస్పత్రిలో చేరారు.ఇక ఈ బస్సు ప్రమాద ఘటనను తెలంగాణ మానవ హక్కుల సంఘం (హెచ్ఆర్సీ) సుమోటోగా స్వీకరించింది. ఈ ప్రమాద ఘటనపై పూర్తి నివేదికను సమర్పించాలని హెచ్ఆర్సీ ఆదేశించింది. ఇందుకు డిసెంబర్ 15వ తేదీ లోపు గడువు విధించింది. ఈ బస్సు ప్రమాదానికి సంబంధించి.. తెలంగాణ రవాణా శాఖతోపాటు.. హోం శాఖ, భూగర్భ గనుల శాఖల ముఖ్య కార్యదర్శులు రిపోర్టు పంపించాలని ఆదేశాలు జారీ చేసింది. ఇక జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారిని. రంగారెడ్డి కలెక్టర్, ఆర్టీసీ ఎండీని నివేదిక పంపాలని హెచ్ఆర్సీ ఆదేశించింది.సోమవారం తెల్లవారుజామున 6 గంటల సమయంలో మీర్జాగూడ వద్ద చోటు చేసుకున్న ఈ ఘోర ప్రమాదంలో టిప్పర్ డ్రైవర్, బస్ డ్రైవర్ సహా 19 మంది అక్కడికక్కడే దుర్మరణం పాలయ్యారు. తాండూరు నుంచి హైదరాబాద్ వైపు వస్తున్న తాండూరు ఆర్టీసీ బస్సును.. కంకర టిప్పర్ అతివేగంగా వచ్చి బలంగా ఢీకొట్టడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. టీఎస్ 34 టీఏ 6354 ఆర్టీసీ బస్సు.. తాండూరు నుంచి తెల్లవారుజామున 4:30 గంటలకు 30 మంది ప్రయాణికులతో హైదరాబాద్‌కు బయలుదేరింది.మధ్యలో వికారాబాద్ సహా పలు ప్రాంతాల్లో మరింత మంది ఎక్కారు. మొత్తం 72 మంది ప్రయాణికులతో వెళ్తున్న చేవెళ్ల మండల పరిధిలోని మీర్జాగూడ గేట్ వద్దకు రాగానే

## తెలంగాణలో ఉరుములతో కూడిన భారీ వర్షాలు



**హైదరాబాద్ :**తెలంగాణ నేడు విభిన్న వాతావరణం ఉంటుందని హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. ఉదయం వాతావరణం పొడిగా.. కాస్త ఎండ గా ఉంటుందని చెప్పారు. మధ్యాహ్నం తర్వాత ఆకాశం మేఘావృమై రాత్రి వరకు పలు జిల్లాల్లో తీవ్రమైన ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, వనపర్తి, నాగర్‌కర్నూల్, నారాయణపేట, గద్వాల్, నల్గొండ, సూర్యాపేట మరియు యాదాద్రి – భువనగిరి జిల్లాల ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. ఈ ప్రాంతాల్లో పిడుగులు పడే అవకాశం కూడా ఉన్నందున.. ప్రజలు సురక్షిత ప్రాంతాలలో ఆశ్రయం తీసుకోవాలన్నారు. ఇక, రాష్ట్రంలోని మిగిలిన జిల్లాలలో అక్కడక్కడ తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పారు.

# 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది



**బిహార్:** గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏకు విజయం అందించేలా బిహార్ ప్రజలు సిద్ధమయ్యారని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. జంగిల్ రాజ్‌కు కారణమైన వారు ఘోరంగా ఓడిపోనున్నారని జోస్యం చెప్పారు. బిహార్ అభివృద్ధి బిహార్ తొలి దశ ఎన్నికల ప్రచారం ముగియనున్న వేళ నమో యాప్ ద్వారా మహిళలతో మాట్లాడారు. బిహార్‌లో ఇద్దరు యువరాజులు తిరుగుతున్నారన్న ఆయన, దిల్లీ నుంచి వచ్చిన యువరాజు ఏకంగా ఛాతీ మైయాను సైతం అవమానించారని దుయ్యబట్టారు.”నేను ఈ ఎన్నికలను చాలా దగ్గరి నుంచి పరిశీలిస్తున్నాను. ఇందులో ఎన్డీఏ భారీ మెజారిటీతో గెలుస్తుందని మాత్రం స్పష్టంగా చెప్పగలను. ఎన్డీఏ విజయం విషయంలో నాకు ఎలాంటి అనుమానం లేదు. గత 20ఏళ్ల రికార్డులను తిరగరాస్తూ ఎన్డీఏ విజయం సాధిస్తుంది. ఇప్పటికే బిహార్ ప్రజలు అందుకు సిద్ధంగా ఉన్నారు. జంగిల్ రాజ్ సృష్టించిన వారు ఘోరంగా ఓడిపోతున్నారు. బిహార్? అభివృద్ధి కేవలం ఎన్డీఏతోనే సాధ్యం అవుతుంది.”







TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# సూర్యాపేట - జనగామ 365 b పై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో రోడ్డు ప్రమాద స్థలాలు, బ్లాక్ స్పాట్లను జిల్లా ఎస్పీ నర్సింహా ఐపీఎస్ పరిశీలించారు

**- వాహనదారులు జాగ్రత్తలు పాటిస్తేనే రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చు.**
**- ప్రమాదాల నివారణకు గ్రామస్థాయిలో రోడ్డు భద్రత కమిటీలు ఏర్పాటు చేస్తున్నాం.**
**- రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు.**
**... నరసింహా ఐపీఎస్, ఎస్పీ**



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట జిల్లా**
జిల్లాలో రోడ్డు ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రత చర్యల్లో భాగంగా జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు తీసుకుని ముందుకు వెళుతుందని దీనిలో భాగంగా ఈరోజు నాగారం సర్కిల్ పరిధి సూర్యాపేట జనగామ జాతీయ రహదారిపై అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి పోలీస్ స్టేషన్ల పరిధిలో గల రోడ్డు ప్రమాద స్థలాలను మరియు బ్లాక్ స్పాట్స్ తిరుమలగిరి ఎక్స్ రోడ్డు, తొండ గ్రామం, జిబి తండ స్టేజి, ఫాతిమా స్కూల్, ఫనిగిరి, %ణ% కొత్తపల్లి, అడవివెంల %ఇ% రోడ్, తిమ్మాపురం, అర్వపల్లి జంక్షన్ లను డిఎస్పి ప్రసన్నకుమార్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు రోడ్డు అథారిటీ సిబ్బందితో కలిసి ఎస్పీ గారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు రోడ్డు భద్రత కమిటీలకు పలు సూచనలు సలహాలు అందించారు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి క్షేత్రస్థాయిలో రోడ్డు భద్రత ప్రమాదాల నివారణ కమిటీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా ప్రజల ప్రాణాలు పోకుండా ప్రత్యేక కార్యచరణతో ముందుకు వెళ్లాలని అందుకోసం ప్రణాళికలు తయారు చేసుకోవాలని సూచించారు. ముఖ్యమైన కూడళ్ళు, రోడ్డు క్రాసింగ్ లు, గ్రామాల వద్ద, మూల మలుపుల వద్ద ఎక్కువ మొత్తంలో లైటింగ్ పెంచాలని స్పీడు నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతాలలో ప్రమాదాలకు గల కారణాలను నివృత్తి చేసుకొని లోపాలను సవరించడం చెట్ల పొదలు తొలగించడం, లైటింగ్స్ ఏర్పాటు చేయడం, బారికెట్స్ ఏర్పాటు చేయడం, డైవర్షన్ గుర్తులు, రోడ్డు నిబంధనల సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయడం ఆ ప్రాంత ప్రజలకు అవగాహన కల్పించడం లాంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణ సమయంలో వాహనదారులు ప్రజలు జాగ్రత్తలు పాటించాలని తప్పుడు మార్గంలో వాహనాలను నడపవద్దని కోరారు. అజాగ్రత్త అధిక వేగం కారణంగానే ప్రమాదాలు




ఎక్కువగా జరుగుతున్నాయని ప్రమాదాల బారిన పడకుండా ప్రజలు తక్కువ వేగంతో వాహనాలు నడపాలని కోరారు. వ్యవసాయ సంబంధ పనులకు వెళ్లే రైతులు తప్పుడు మార్గంలో వెళ్ళవద్దు అని సూచించారు. ప్రయాణ సమయంలో మనం తీసుకున్న జాగ్రత్తలు ప్రాణాలు కాపాడుతాయని అశ్రద్ధగా ఉంటే రోడ్డు ప్రమాదాలను బారిన పడతారని అన్నారు.
డిఎస్పి ప్రసన్నకుమార్, సిఐ నాగేశ్వరరావు, స్థానిక ఎస్సైలు, తిరుమలగిరి మున్సిపాలిటీ మున్సిపల్ కమిషనర్, నేషనల్ హైవే ప్రాజెక్టు మేనేజర్ రమేష్ పాల్గొన్నారు.

### ప్రాణాలు లెక్కచేయక, కుటుంబాలు వదిలి


# ప్రజల రక్షణలో రాత్రింబవళ్లు పోలీసులు పనిచేస్తున్నారు.

**- పోలీసు ప్రతిష్టను కించపరిచేలా ఉద్దేశ్యపూర్వకంగా తప్పుడు సమాచారం ప్రసారం చేయవద్దు.**
**- ప్రజలు పోలీస్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి.**
**- అర్వపల్లి పోలీస్ స్టేషన్లో ఎస్సై విరామం తీసుకుంటున్న సమయంలో ఉద్దేశపూర్వకంగా వీడియో తీసి తప్పుడు ప్రచారం చేసిన వారిపై, ప్రోత్సహించిన వారిపై కేసు నమోదు.**
**- నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్, నాగేశ్వరరావు.**


**టుడే తెలంగాణ న్యూస్ నాగారం :** నాగారం సర్కిల్ పరిధిలో గల అర్వపల్లి, నాగారం, తిరుమలగిరి స్టేషన్ల పరిధిలో 24 గంటలు ప్రజలకు అందుబాటులో ఉంటూ నాగారం సర్కిల్ పోలీస్ సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని నిత్యం తనిఖీలు, పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజల భద్రత రక్షణలో రాత్రి, పగలు, ఎండ, వాన లో, క్లిష్ట సమయాల్లో పని చేస్తున్నామని నాగారం సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు. కుటుంబాలను వదిలి ప్రాణాలు లెక్కచేయక ప్రజల రక్షణలో అనుక్షణం పోలీసులు పని చేస్తున్నారు, అనారోగ్యంగా ఉన్నప్పటికీ భార్యాపిల్లలకు దూరంగా ఉండి బారివర్ష సూచన నేపద్యంలో గత కొద్దిరోజులుగా రాత్రి, పగలు అర్వపల్లి మండల పరిధిలో ప్రజల భద్రతలో విధులు నిర్వర్తించి అలసిపోయి కొద్దిపాటి విరామం తీసుకునే సమయములో దురుద్దేశ్య



పూర్వకంగా అర్వపల్లి పోలీసు స్టేషన్ గేట్ల నుండే వీడియో చిత్రీకరించుకుంటూ వచ్చి కొద్దిపాటి విశ్రాంతి తీసుకుంటున్న %వా×% ను ఉద్దేశ్యపూర్వకంగా వీడియో తీసి SI అత్మాబిమానం దెబ్బతినేలా, పోలీసు శాఖను అగౌరపరుస్తూ సోషల్ మీడియా నందు చేడుగా ప్రచారం చేశారు, ఇది సరి కాదు అని %జ×% తెలిపారు. వీడియో చిత్రీకరించిన వారిపై సోషల్ మీడియాలో ప్రచారం చేసిన వారిపై ప్రోత్సహించిన వారిపై అర్వపల్లి స్టేషన్ నందు కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నాము అన్నారు. ఇలాంటి వాటిని ఎవరైనా ప్రోత్సహిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.
నిత్యం ప్రజల మధ్యలో ఉంటూ విధులు నిర్వహిస్తున్న పోలీసులపై, పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగేలా ఉద్దేశ్య పూర్వకంగా తప్పుడు ప్రచారం చేయవద్దు అని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రజల భద్రతలో పోలీసు కార్యాలయాలు 24 గంటలు అందుబాటులో ఉంటాయని బాధితులు ఎలాంటి మధ్యవర్తులు లేకుండా ఏసమయంలోనైనా నేరుగా వారి సమస్యలపై పోలీస్ స్టేషన్ నందు పిర్యాదులు చేయవచ్చు %వా×% స్పందించకపోతే CI, ఆపై అధికారులకు పిర్యాదు చేసి పోలీసు సేవలు సద్వినియోగం చేసుకోవాలి. ఎవరైనా వ్యక్తులు ఉద్దేశ్యపూర్వకంగా పోలీస్ కార్యాలయాల్లోకి వచ్చి పోలీసు శాఖకు భంగం కలిగేలా సమస్యలు సృష్టించవద్దు, కార్యకలాపాలకు పాల్పడవద్దు అని కోరారు. అలాగే ఏదైనా సమాచారాన్ని ప్రచారం చేయదలచిన, వార్తను ప్రచురితం, ప్రసారం చేయదలచిన అలాంటి దానిపై ముందస్తుగా పై అధికారులకు తెలియజేయాలని, నిజానిజాలు వివరణ తీసుకోవచ్చని తెలిపారు.



## కార్తీక పౌర్ణమి వేడుకలకు సర్వం సిద్ధం



**టుడే తెలంగాణ న్యూస్ సూర్యాపేట రూరల్ :** కార్తీక పౌర్ణమి వేడుకలకు పిల్లలమర్రి శివాలయాలు సిద్ధమయ్యాయి. తెల్లవారు జామునుంచే భక్తుల రాకను దృష్టిలో ఉంచుకొని దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. దేవాలయాలను అందమైన విద్యుత్ దీపాలతో అలంకరించి ముఖ మండపాలను పూలతో అలంకరించారు. భక్తులు భారీ సంఖ్యలో రానుండడంతో సూర్యాపేట రూరల్ పోలీసుల ఆధ్వర్యంలో బందోబస్తు ఏర్పాట్లు చేసేందుకు పోలీసులు పరిశీలన చేశారు. భక్తులు సంయమనం పాటించి క్యూలైన్ పాటించి పరమశివున్ని దర్శించుకొని ఆయన కృపకు పాత్రులు కావాలని నిర్వాహకులు కోరారు.

# ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వం సంచలన నిర్ణయం

**హైదరాబాద్, నవంబర్ 04:** రాష్ట్రంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లింపుల్లో తీవ్ర జాప్యం చోటు చేసుకొంటుంది. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యాలు ఆందోళనకు దిగుతామంటూ పలు దఫాలుగా ప్రకటనలు చేస్తున్నాయి. అలాంటి వేళ తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌కు సంబంధించి సంస్కరణలపై కమిటీని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రభుత్వం మంగళవారం ప్రకటించింది. అందుకు సంబంధించిన ఉత్తర్వులను జారీ చేసింది. స్పెషల్ చీఫ్ సెక్రటరీతో పాటు 15 మందితో ఈ కమిటీని నియమించింది. ఇక కాలేజీల నుంచి ఈ కమిటీలో ముగ్గురికి చోటు కల్పిస్తున్నట్లు జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే ఈ కమిటీలో ప్రొఫెసర్లు కంచ ఐలయ్య, కోదండరాంలకు చోటు కల్పించినట్లు స్పష్టం చేసింది. ఈ కమిటీ.. పీజు రీయింబర్స్‌మెంట్ పాలసీపై ప్రభుత్వానికి సూచనలు ఇవ్వనుంది. అలాగే ప్రత్యేక ట్రస్ట్ ద్వారా ఫీజు రీయింబర్స్‌మెంట్ సాధ్యాసాధ్యాలను ఈ కమిటీ పరిశీలిస్తుంది. అయితే మూడు నెలల్లో ఈ కమిటీ నివేదిక




అందజేయాలని ప్రభుత్వం జారీ చేసిన జీవోలో క్లియర్ కట్‌గా సూచించింది. అలాగే విద్యా సంస్థలు స్పష్టం చేసిన సూచనలపై సైతం అధ్యయనం చేయాలని ఈ సందర్భంగా కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం సూచించింది. ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో ప్రైవేట్ కాలేజీల యాజమాన్యం, ప్రభుత్వానికి మధ్య దూరం బాగా పెరుగుతోంది. సమయానికి ప్రభుత్వం ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్ చెల్లించకపోవడంతో.. కాలేజీ యాజమాన్యం తమ కళాశాలల బంద్‌కు పిలుపునిస్తుంది. ఆ క్రమంలో కాలేజీ యాజమాన్యంతో ప్రభుత్వం చర్చలు జరుపుతోంది. దీంతో వాయిదాల రూపంలో నగదు చెల్లిస్తామంటూ కాలేజీల యాజమాన్యానికి ప్రభుత్వం తెలుపుతోంది. అందుకు ఆ కాలేజీల యాజమాన్యం సానుకూలంగా స్పందిస్తోంది. అలా పలు దఫాలుగా నగదు చెల్లిస్తున్నాయి. అయితే కొన్ని సమయాల్లో నగదు చెల్లింపులు తీవ్ర ఆలస్యమవుతోంది. దీంతో ప్రభుత్వ వ్యవహారశైలిపై యాజమాన్యాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దీంతో కాలేజీల యాజమాన్యం రంగంలోకి దిగి బంద్ అంటూ ప్రకటనలు చేస్తున్నాయి. ఈ తరహా ఘటనలు పునరావృతం కావడంతో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. అందులో భాగంగా ఈ ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై ప్రభుత్వానికి కీలక సూచనలు చేయాలంటూ కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు



**హైదరాబాద్, నవంబర్ 4:** తెలంగాణ రాజకీయాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారిన పార్టీ ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణలో మరో అడుగు పడింది. ఎల్లుండి నుండి ఫిరాయింపు ఎమ్మెల్యేల కేసు విచారణ జరుగనుంది. ఈనెల 6 నుంచి ఈ కేసును స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ విచారించనున్నారు. 6వ తేదీన భద్రాచలం నియోజకవర్గ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, జగిత్యాల నియోజకవర్గ ఎమ్మెల్యే సంజయ్ కుమార్ లను విచారించనున్నారు. 13న కామారెడ్డి ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి, ఖైరతాబాద్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ కేసు విచారించనున్నారు. ఇప్పటికే నలుగురు ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించిన విషయం తెలిసిందే. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ నుంచి గెలిచిన 10 మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ నేతలు స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ నుంచి సరైన స్పందన రాకపోవడంతో హైకోర్టును ఆశ్రయించారు. అత్యున్నత న్యాయస్థానం నుంచి బీఆర్ఎస్‌కు సానుకూల తీర్పు రాకపోవడంతో సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఈ మేరకు విచారణ చేపట్టిన సర్వోన్నత న్యాయస్థానం.. ఈ వ్యవహారంపై మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని జూలై 31న ఆదేశాలు జారీ చేసింది. కాగా, ఆ గడువు అక్టోబర్ 31తో ముగిసింది. దీంతో పార్టీ మారిన ఎమ్మెల్యేలను స్పీకర్ విచారించనున్నారు.

# సర్వేలోనూ కారుదే హవా సెటిలర్ల మద్దతు బీఆర్ఎస్‌కే




**హైదరాబాద్ :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై రాష్ట్ర వ్యాప్తంగా జోరుగా చర్చ జరుగుతోంది. ఆ స్థాయిలోనే ఎన్నికల ప్రచారం కూడా కొనసాగుతోంది. ఆయా పార్టీలు గెలుపే లక్ష్యంగా తమ ప్రచారాన్ని కొనసాగిస్తూ ఓటర్లను ఆకర్షిస్తున్నాయి. అయితే సిట్టింగ్ స్థానాన్ని నిలుపుకునేందుకు బీఆర్ఎస్ పార్టీ కూడా ప్రచారంలో దూసుకుపోతోంది. ఓటర్లు కూడా బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నట్లు పలు సర్వేల్లో తేలింది. తాజాగా హైదరాబాద్‌కు చెందిన ఎస్ఏఎస్ గ్రూపు సర్వేలోనూ బీఆర్ఎస్ పార్టీ గెలవబోతుందని వెల్లడైంది. ఇందుకు సంబంధించిన వివరాలను ఎస్ఏఎస్ గ్రూప్ అధికారికంగా వెల్లడించింది. ఎస్ఏఎస్ గ్రూపు సర్వే వివరాలు ఇలా. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని ఏడు డివిజన్లలో అక్టోబర్ 27 నుంచి నవంబర్ 3వ తేదీ వరకు సర్వే నిర్వహించినట్లు పేర్కొంది. ఎర్రగడ్డలో 760, షేక్‌పేటలో 780, యూసుఫ్‌గూడలో 520, వెంగళ్రావ్ నగర్‌లో 550, బోరబండలో 790, రహమత్ నగర్‌లో 780, శ్రీనగర్ కాలనీలో 510 శాంపిల్లను సేకరించారు. అంటే మొత్తంగా 4690 శాంపిల్లను సేకరించి అనాలిసిస్ చేశారు. ఈ శాంపిల్లను ఓటర్లతో నేరుగా సమావేశమై సేకరించినట్లు సర్వే సంస్థ తెలిపింది. ఇక మహిళా, పురుష ఓటర్లకు సమ ప్రాధాన్యం ఇచ్చామని, వారి వారి అభిప్రాయాలను పూర్తిస్థాయిలో పరిగణనలోకి తీసుకున్నట్లు తెలిపింది. ఏజ్ గ్రూప్స్, జెండర్, కులం, మతం, ప్రభుత్వ పథకాల లబ్ధిదారులు, దినసరి కూలీలు, ప్రభుత్వ, ప్రయివేటు ఉద్యోగులు, నిరుద్యోగులు, విద్యార్థులు, పారిశ్రామిక రంగంలో ఉన్నవారి నుంచి అభిప్రాయాలను సేకరించి.. ఓటర్ల మనోగతాన్ని విశ్లేషించినట్లు పేర్కొంది. ప్రధానంగా 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన అమలుపై ఓటర్లను ప్రశ్నించి, వారి అభిప్రాయాలను సేకరించి అనాలిసిస్ చేసినట్లు తెలిపింది.

# ముఖ్యమంత్రికి ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల మీద లేదు



**హనుమకొండ చౌరస్తా :** రాష్ట్ర ప్రభుత్వం పేద విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు చల్లా వెంకటేశ్వర్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ఇచ్చిన హామీలను విస్మరించి విద్యార్థుల భవిష్యత్తును అంధ కారం చేస్తుందని ఆరోపించారు. రాష్ట్ర వ్యాప్తంగా 8 వేల కోట్ల రూపాయలు ఫీజు రీయింబర్స్‌మెంట్ పెండింగ్‌లో ఉందన్నారు. గతంలో విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ చేపట్టి ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి రూ.1200 కోట్ల బకాయిలు విడుదల చేస్తామని ప్రకటించి మాట తప్పడంతో విద్యాసంస్థలను యాజమాన్యాలు మూసివేశాయని అన్నారు. ముఖ్యమంత్రికి ఎలక్షన్ల మీద ఉన్న శ్రద్ధ విద్యార్థుల భవిష్యత్తు మీద లేకపోవడం దురదృష్టకరమన్నారు. విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడటం మంచి పద్ధతి కాదని, అనేకమంది పేద విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకరంగా మారిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని విద్యాసంస్థల యాజమాన్యాలను చర్చలకు పిలిచి ఫీజు రీయింబర్స్??మెంట్ చెల్లింపులు చేయాలని డిమాండ్ చేశారు.

# ఎస్ఎల్‌బీసీపై రేవంత్ రెడ్డి అడ్డగోలు మాటలు



**హైదరాబాద్ :** ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి అడ్డగోలుగా మాట్లాడారని మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. సీఎం రేవంత్‌కు నీటి విలువ, నోటి విలువ తెలియదు అని ధ్వజమెత్తారు. తెలంగాణ భవన్‌లో నిరంజన్ అపాయింట్‌మె ంట్ ఇవ్వలేదని ఒకరు, పదవి ఇవ్వలేదని ఒకరు విష ప్రచారం చేశారు. కేసీఆర్‌ను పనికట్టుకు నిస్వయం ప్రకటిత మేధావులు బద్నాం చేశారు. ఎస్ఎల్‌బీసీ వద్దకు వెళ్లి సీఎం రేవంత్ రెడ్డి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావును తిట్టారు. నీళ్ల మంత్రికి నల్గొండ తప్ప ఏం తెలియదు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి పాలమూరు ప్రాజెక్టును పూర్తి చేయాలి అని నిరంజన్ రెడ్డి డిమాండ్ చేశారు. 1982లో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం జీఓ నంబర్ 306 ద్వారా శ్రీశైలం జలాలపై సర్వే చేయాలని చెప్పింది. 1994లోనే ఎస్ఎల్‌బీసీ టన్నెల్ తవ్వడానికి కేంద్ర పర్యావరణ శాఖ అనుమతి ఇచ్చింది. 2014 వరకు ఎందుకు ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌ను కాంగ్రెస్, టీడీపీ ప్రభుత్వాలు ఎందుకు పూర్తి చేయలేదు. కేసీఆర్‌ను తిట్టడానికి రేవంత్ రెడ్డికి సిగ్గుగా లేదా..? కుడి కాలువ టన్నెల్ జీఓ 110 ద్వారా వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేశారు. బిఆర్ఎస్ పార్టీ నీళ్ల కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి బయటకు వచ్చింది. సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు, రాష్ట్రం పరువు తీస్తున్నారు. పాలమూరు %-% రంగారెడ్డిపై 190 కేసులు వేశారు అని నిరంజన్ రెడ్డి తెలిపారు.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పాక్‌ను ఎగదోసే పనిలో ట్రంప్ !

ట్రంప్‌కు పిచ్చిపట్టిందని ఎవరైనా అనుకుంటే పొరపాటే..ఎందుకంటే ట్రంప్ తీసుకుంటున్న నిర్ణయాలు, ఆయన చర్యలు కేవలం భారత్‌ను టార్గెట్ చేస్తున్నవిగా గుర్తించాలి. భారత్ ఆర్థికంగా ఎదగడం ఒక ఎత్తయితే..సైనికపాటవంలో అమెరికాను ధిక్కరించే స్థాయికి చేరుకుంటుందన్న భయం కూడా కనిపిస్తుంది. ముఖ్యంగా ఆపరేసన్ సిందూర్‌లో భారత్ సైనిక పాటవం అజేయంగా నిలిచింది. పాక్‌కు అమెరికా ఇచ్చిన యుద్ధవిమానాలను కూడా తుత్తినియలు చేసింది. ఇదే ప్రధాన కారణంగా ట్రంప్‌ను నిద్రలేకుండా చేస్తోంది. అందుకే ఇటీవల ఆయన తీసుకున్న నిర్ణయాలన్నీ భారత్‌ను ఏకాకిని చేయాలన్న బలమైన సంకల్పంతో తీసుకున్నవేనని గుర్తించాలి. అన్నింటికి మించి పాక్‌ను బూచిగా చూపి బెదిరించాలన్న ధోరణి బాగా కనిపిస్తోంది. ఇందులో భారత్‌తో సమానంగా పాక్‌ను కూడ చేర్చి రెండు అణ్వాయుధ దేశాలు అంటూ పదేపదే వ్యాఖ్యానించారు. ఇప్పుడు పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందన్నారు. దంతా కూడా పాక్‌లో పాగావేసి, అక్కడి నుంచి అవసరమైతే భారత్, చైనాలపై దాడులకు దిగాలన్న కుయక్తులు పన్ను తున్నారు. అందుకే భారత్ వ్యతిరేక చర్యలకు ట్రంప్ స్పీడ్ పెంచారు. సుంకాలు కావచ్చు.. వీసాలు కావచ్చు, అక్కడ అనధికారికంగా ఉన్నవారిని వేధించి, వెక్కరించి తిప్పిపంపడం కావచ్చు..ఉద్యోగాల్లో భారీతయులను తొలగించాలన్న డిమాండ్ కావచ్చు..ఇవన్నీ కూడా ఆపరేషన్ సింధూర్ తరవాత తీసుకున్న గట్టి నిర్ణయాలు గా చూడాలి. తాజాగా అణ్వాయుధ పరీక్షలు చేస్తామని చెప్పడం ద్వారా పాక్ కూడా అ÷-వాయుధాలు పరీక్షిస్తోందని చెప్పడం కూడా కేవలం భారత్‌ను బెదిరించే చర్య తప్ప మరోటి కాదు. ప్రపంచాన్ని 150 సార్లు నాశనం చేసే అణ్వాయుధాలు అమెరికా వద్ద ఉన్నాయని స్వయంగా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించారు. ఆదివారం నాడు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఇక నుండి అమెరికా అణ్వాయుధాలను పరీక్షిస్తుందని, చాలా దేశాలు అణు పరీక్షలు చేస్తున్నాయని అన్నారు. తమ వద్ద అత్యుత్తమమైన అణ్వాయుధాలున్నాయని, అయినా పెంచుకోవల్సిన అవసరం ఉందని అన్నారు. అవి ఎలా పని చేస్తున్నాయో పరీక్షించాల్సిన అవసరం ఉందని తెలిపారు. చైనా, రష్యా, ఉత్తర కొరియా దేశాల వద్ద కూడా అణ్వాయుధాలున్నాయని, కాని వారు బయటకు చెప్పరని అన్నారు. గత 30 సంవత్సరాల నుండి ఎటువంటి పరీక్షలు అమెరికా చేయలేదన్నారు. వారు అణు పరీక్షలు చేస్తునప్పుడు అమెరికా ఎందుకు చేయని దేశంగా ఉండాలని అన్నారు. ఆ దేశాలు రహస్యంగా భూగర్భంలో పరీక్షిస్తారు వాటి గురించి ప్రపంచానికి తెలియదని చెప్పుకొచ్చారు. ఇంతవరకు బాగానే ఉన్నా, కేవలం పాక్ కూడా అణ్వాయుధ పరీక్షలు చేస్తోందని చెప్పడంలో మతలబు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో పుతిన్, జిన్‌పింగ్ చాలా కఠినాత్ములు, బలమైన నాయకులు, తీవ్రంగా పరిగణించాల్సిన వ్యక్తులు అని వ్యాఖ్యానించారు. చైనాతో వాణిజ్య ఒప్పందం కుదిరింది కదా అని ఇంటర్వ్యూ చేస్తున్న జర్నలిస్టు ప్రశ్నించగా ట్రంప్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసారు. 'మేము చైనాని ఓ కంట కనిపెడతాం. వారు అమెరికాను ఎల్లప్పుడూ కనిపెడ్తూ ఉంటారని అన్నారు. గత 8 నెలల కాలంలో 8 యుద్దాలను ఆపానని, భారత్, పాక్‌ల మధ్య అణుయుద్దాన్ని నివారించానని మరోసారి వ్యాఖ్యానించారు.



ఇప్పటికే ట్రంప్ మీద స్వదేశంలో తీవ్రమైన వ్యతిరేకత వస్తోంది. విదేశాల్లో కుట్రలు చేస్తున్నారని, భారత్ లాంటి మిత్రదేశాన్ని దూరం చేసుకుంటున్నారని మండిపడు తున్నారు. ఇవేవీ ఆయన పట్టించుకోవడం లేదు. అంతెందుకు న్యూయార్క్ మేయర్ ఎన్నికల ఫలితాలు వెలువడనున్న నేపథ్యంలో ట్రంప్ డెమొక్రాట్స్ సోషలిస్టు అభ్యర్థి జోహ్రాన్ మమ్దానిపై విమర్శలు చేశారు. అతను సోషలిస్టు కాదు, కమ్యూనిస్టు అని అన్నారు. 'మమ్దాని గెలిస్తే అధ్యక్షుడిగా నేనే నిధులు కేటాయించను. ఎందుకంటే న్యూయార్క్‌ను నడిపించేది కమ్యూనిస్టు అయినప్పుడు పంపించడం వృథా' అని అక్కసు వెళ్లగక్కారు. డెమొక్రాట్స్‌లో చెడ్డవారు, కమ్యూనిస్టులు ఉంటే నేను చెడ్డవారి పక్కనే నిలబడతానని మరో మేయర్ అభ్యర్థి క్యూమోను ఉద్దేశించి ట్రంప్ పేర్కొన్నారు. ఇలా రాజకీయంగా కూడా ట్రంప్ అమెరికాలో విపరీత వ్యాఖ్యలు చేస్తున్నారు. ఈ సందర్భంగా పాకిస్తాన్ ఇదే అవకాశంగా అణ్వాయు ధాలపై వ్యాఖ్యలు చేసింది. రష్యా, చైనా, ఉత్తరకొరియా, పాకిస్థాన్ వంటి దేశాలు అణ్వాయు ధాలను పరీక్షిస్తున్నాయని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై ఇస్లామాబాద్ స్పందించింది. ఈ విషయంపై పాకిస్థాన్‌కు చెందిన ఓ ఉన్నతాధికారి అంతర్జాతీయ మీడియాకు వివరణ ఇస్తూ.. తామెప్పుడు ఇతర దేశాల కంటే ముందుగా అణు పరీక్షలను పునరుద్ధరించబోమన్నారు. అణు పరీక్షలను నిర్వహించిన మొదటి దేశం పాక్ కాదని.. అదేవిధంగా అణు పరీక్షలను తిరిగి ప్రారంభించే మొదటి దేశంగానూ తాము ఉండబోమని స్పష్టం చేశారు. ఈ విషయంపై చైనా విదేశాంగ మంత్రిత్వశాఖ ప్రతినిధి మావో నింగ్ సైతం స్పందించారు. బాధ్యతాయుతమైన అణ్వాయుధ దేశంగా చైనా ఎల్లప్పుడూ ఆత్మరక్షణ అణువ్యూహాన్ని సమర్థిస్తుందన్నారు. అణు పరీక్షలు నిలిపివేయాలనే విషయంలోనూ తాము అదే నిబద్ధతకు కట్టుబడి ఉంటామన్నారు. అమెరికా చేస్తున్న అణు పరీక్షలను సమర్థించుకున్న ఆ దేశాధ్యక్షుడు ట్రంప్ ఇటీవల సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రపంచంలో చాలా దేశాలు చురుగ్గా అణ్వాయుధాలను పరీక్షిస్తున్నా యన్నారు. ఈ జాబితాలో పాకిస్థాన్ కూడా ఉందని పేర్కొన్నారు. అణ్వాయుధాలకు ఉన్న విధ్వంసకర శక్తి కారణంగా ఆ పరీక్షలు చేయకూడదని గతంలో అధికారంలో ఉన్నప్పుడు నిర్ణయించుకున్నా. ఇప్పుడు పరిస్థితులు మారాయని ట్రంప్ అన్నారు. రష్యా, చైనా సహా ఇతర దేశాలు వేగంగా తమ అణుసామర్థ్యాలను పెంచుకుంటున్న నేపథ్యంలో మళ్లీ అణ్వాయుధ పరీక్షలు ప్రారంభించాల్సిందిగా అమెరికా డిపార్ట్‌మెంట్ ఆఫ్ వార్‌కు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. మొత్తంగా అమెరికా అణుపరీక్షల వ్యవహారం ఎలా ఉన్నా రష్యాచ,చైనాల సరసన పాక్‌ను కూడా చేర్చడం వెనక భారత్‌ను బెదరించే ధోరణిని ట్రంప్ ప్రకటించారు. ఎందుకంటే పాక్‌ను బల్లెంగా ఎగదోసే పనిలో ట్రంప్ బిజీగా ఉన్నాడని గుర్తించాలి

# అమెరికా బాటలో కెనడా

## • భారీగా విద్యార్థి వీసాలు తిరస్కరణ

**టోరంటో,నవంబర్4:** అమెరికా దారిలోనే కెనడా నిర్ణయాలు కూడా ఉంటున్నాయి. కెనడాలో భారతీయ విద్యార్థి వీసాలు భారీగా తిరస్కరణకు గురయ్యాయి. ఉన్నతవిద్య చదివేందుకు దరఖాస్తు చేసుకున్న ప్రతి నలుగురిలో ముగ్గురు విద్యార్థి వీసాలను కెనడా అధికారులు తిరస్కరించారు. దీంతో భారతీయ విద్యార్థుల విషయంలో తీవ్రంగా వ్యవహరిస్తున్నట్లు అర్థం అవుతోంది. కెనడా ఇమిగ్రేషన్ డిపార్ట్‌మెంట్ గణాంకాల ప్రకారం.. 2025 ఆగస్టులో భారతీయ విద్యార్థులు చేసుకున్న దరఖాస్తుల్లో 74 శాతం తిరస్కరణకు గురయ్యాయి. 2023లో ఆ మొత్తం 32 శాతంగా ఉంది. ఇదే సమయంలో చైనా విద్యార్థి వీసాల తిరస్కరణ రేటు 24 శాతంగా ఉండగా.. మిగతా దేశాల సగటు రేటు 40 శాతం మాత్రమే ఉండటం గమనార్హం. అంతర్జాతీయ విద్యార్థి వీసా కార్యక్రమాన్ని కఠినతరం చేసేందుకు కెనడా ప్రయత్నాలు కొనసాగిస్తోన్న తరుణంలో ఈ భారీ తిరస్కరణలు పెరిగాయి. మరోవైపు భారత్ నుంచి దరఖాస్తు చేసుకుంటున్న విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. విదేశీ విద్యకు అమెరికా తర్వాతి స్థానంలో ఉన్న కెనడా.. గతేడాది దాదాపు 10లక్షల మంది విదేశీ విద్యార్థులకు అవకాశం కల్పించింది. వీరిలో 41శాతం భారత్ నుంచే ఉండగా.. ఆ తర్వాతి స్థానాల్లో చైనా, వియత్నాం దేశాలు



ఉన్నట్లు నివేదికలు వెల్లడిస్తున్నాయి. ఇక భారీ స్థాయిలో విద్యార్థి వీసాల దరఖాస్తులను కెనడా తిరస్కరించడానికి అక్కడి స్థానిక పరిస్థితులే కారణమని ఇమిగ్రేషన్ నిపుణులు అంచనా వేస్తున్నారు. నివాస కొరత, మౌలిక సదుపాయాల కల్పన ఇబ్బందిగా మారడం, స్థానిక ఖర్చులు విద్యార్థులు భరించగలరా అన్న విషయాలపై ఆందోళనల నేపథ్యంలోనే కెనడా ఈ చర్యలు తీసుకుంటున్నట్లు చెబుతున్నారు. మరోవైపు అమెరికా, కెనడాలకు ప్రత్యామ్నాయం చూస్తున్న భారతీయ విద్యార్థులు జర్మనీ వైపు మొగ్గు చూపుతున్నట్లు మరో నివేదిక వెల్లడించింది.

# ట్రంప్ సుంకాలపై న్యాయవిచారణ



## సుప్రీంలో సవాల్ చేసిన వ్యాపారులు

## నేడు విచారణ జరుగున్నట్లు వార్తలు

**వాషింగ్టన్,నవంబర్4:** అమెరికా చరిత్రలోనే అత్యంత కీలకమైన న్యాయవిచారణకు అగ్రరాజ్య సుప్రీంకోర్టు సిద్ధమవుతోంది. టారిఫ్‌ల పేరుతో ప్రపంచ దేశాలపై వాణిజ్య యుద్ధం సాగిస్తోన్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అధికారాలను నిర్ణయించే అంశంపై న్యాయస్థానం అమెరికా కాలమానం ప్రకారం బుధవారం విచారణ జరపనుంది. తాజాగా ట్రంప్ టారిఫ్‌లను వ్యతిరేకిస్తూ పిటిషన్లు దాఖలు చేసిన చిన్న వ్యాపారులు, డెమోక్రాట్ పాలిత రాష్ట్రాల కూటమి తరఫున సుప్రీంకోర్టులో వాదనలు వినిపించేందుకు సిద్ధమవుతున్నారు. రెండోసారి అధికారంలోకి రాగానే ట్రంప్ మిత్ర, శత్రు భేదం లేకుండా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలపై సుంకాలతో విరుచుకుపడిన విషయం తెలిసిందే. అంతర్జాతీయ అత్యవసర ఆర్థిక అధికార చట్టాన్ని ఉపయోగించి ట్రంప్ ఈ సుంకాలు విధించారని అమెరికా సర్కారు తెలిపింది. అయితే, ఈ చట్టాన్ని వినియోగించే క్రమంలో అధ్యక్షుడు ఫెడరల్ చట్టాలను ఉల్లంఘించారనే ఆరోపణలు వచ్చాయి. దీంతో ట్రంప్ నిర్ణయాన్ని కొన్ని న్యాయస్థానాలు అడ్డుకున్నాయి. ఈ క్రమంలోనే అమెరికా ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దీనిపై బుధవారం విచారణ జరగనుంది. ఈ కేసులో ట్రంప్‌నకు వ్యతిరేకంగా భారత సంతతి అటార్నీ నీల్ కత్యాల్ వాదనలు వినిపించనున్నారు. దీంతో ఆయన పేరు ప్రస్తుతం అంతర్జాతీయ మీడియాలో మార్మోగుతోంది. 54 ఏళ్ల నీల్ కత్యాల్ షికాగోలో జన్మించారు. ఆయన తల్లిదండ్రులు భారత్ నుంచి వచ్చిన వలసదారులు. యేల్ లా స్కూల్ నుంచి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన నీల్.. మాజీ అధ్యక్షుడు ఒబామా హయాంలో యూఎస్ సొలిసిటర్ జనరల్‌గా వ్యవహరించారు. ఇప్పటివరకు అమెరికా సుప్రీంకోర్టులో 50కి పైగా కేసులను వాదించారు. గతంలో పలుమార్లు ట్రంప్ విధానాలకు వ్యతిరేకంగా నీల్ న్యాయస్థానాల్లో వాదించిన సందర్భాలున్నాయి. 2017లో ట్రంప్ తొలిసారి అధికారంలో కొన్ని దేశాలపై విధించిన ప్రయాణ ఆంక్షలకు వ్యతిరేకంగా నమోదైన కేసులను నీల్ వాదించారు. 'ఇంపీచ్: ది కేస్ అగైనెస్ట్ డొనాల్డ్ ట్రంప్' అనే పుస్తకాన్ని కూడా రచించారు. ఈ కేసు విచారణకు ట్రంప్ ప్రత్యక్షంగా హాజరుకావాలని తొలుత భావించారు. అయితే, కొన్ని కారణాల వల్ల ఆ ఆలోచనను విరమించుకున్నారు. ప్రభుత్వం తరఫున ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెంట్ హాజరుకానున్నారు.

# ఎల్ఐసీ పెట్టుబడులకు ఢోకా లేదు!




కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గౌతమ్ అదానీ కంపెనీలో ఎల్ఐసీ పెట్టుబడులు పెట్టింది అంటూ అమెరికన్ పత్రిక వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిన కథనం ఆధారంగా మన దేశ మీడియా ఎల్ఐసీ గురించి పలు అపోహలతో కూడిన ప్రచారాన్ని సాగిస్తోంది. సామాజిక మాధ్యమాల్లో అయితే, అతిత్వరలో ఎల్ఐసీ మునిగిపోతుందని ప్రచారం జరిగింది. వాషింగ్టన్ పోస్టు కథనం వెలువడిన మరుక్షణమే ఆదానీ సంస్థలో జరిగిన పెట్టుబడుల గురించి ఎల్ఐసీ పత్రికా ప్రకటన జారీ చేసింది కానీ ఈ ప్రకటనలోని అంశాలన్నీ సంపూర్ణంగా మీడియా ప్రచారంలోకి తేలేదు. ఎల్ఐసీ చట్టం: 1938 సెక్షన్ 27ఎ ప్రకారం మొత్తం నిధులలో 85శాతం ప్రభుత్వ ఆమోదం ఉన్న (గవర్నమెంట్ అప్రూవ్డ్) సెక్యూరిటీలలోను బాండ్లలోను పెట్టే నిబంధన ఉన్నది. మిగతా 15శాతం నిధులను మార్కెట్ అనుకూలతలను బట్టి ఇతర మార్గాల్లో పెట్టుబడులుగా పెట్టే వెసులుబాటు ఉన్నది. ఎల్ఐసీ ప్రభుత్వ రంగ సంస్థ అయినప్పటికీ ప్రైవేట్ కంపెనీలో పెట్టుబడులు పెట్టకూడదన్న నిబంధన ఏమీ లేదు. అయితే ఎల్ఐసీ పెట్టుబడులను నిర్దేశించడానికి సంస్థాగతంగా ఇన్వెస్ట్‌మెంట్ బోర్డు, బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల అజమాయిషీ ఉంటుంది. అన్ని నిర్ణయాలూ బోర్డ్ ఆమోదంతోనే జరుగుతాయి. నిర్ణయాలు పక్షపాతంతో జరిగినట్టు ఎప్పుడూ వెల్లడి కాలేదు. ముఖ్యంగా గుర్తుంచుకోవాల్సింది%-% స్టాక్ మార్కెట్లో పెట్టుబడులు పెట్టిన తర్వాత ఇప్పటివరకూ ఎల్ఐసీ నామమాత్రమైన నష్టాన్ని కూడా చవిచూడలేదు. దీనికి ప్రధాన కారణం ఎల్ఐసీ ఒక దీర్ఘకాలిక పెట్టుబడిదారు అయివుండటం. అంటే మార్కెట్లో ఎన్ని ఒడుదుడుకులు ఏర్పడినా సుదీర్ఘ కాలంలో పెరుగుదల తథ్యం.ప్రభుత్వ పెద్దల నుంచి ఆదేశాలు రావడం ద్వారా ఏ కంపెనీకీ నిధులు బదిలీ చేయడం జరగదు. సాధారణంగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలినప్పుడు ప్రభుత్వ పెద్దల నుండి సూచనప్రాయ సందేశాలు ప్రజలకు వచ్చినట్టుగానే కంపెనీలకు కూడా వస్తాయి. అలాంటి సందర్భంలో మార్కెట్లను స్థిరపరచడానికి, కొన్ని కంపెనీల షేర్లు తక్కువ రేటుకు అందుబాటులో ఉన్న సందర్భంలో ఎల్ఐసీ వంటి సంస్థలు ముందుకొచ్చి ఆ షేర్లను కొనుగోలు చేస్తాయి. తర్వాత కాలంలో రెట్లు పెరగడం ద్వారా సంస్థ లాభపడి పాలసీదార్లకు పెద్ద మొత్తంలో బోనస్‌లు చెల్లించగలుగుతుంది. ఉదాహరణకు ఐడీబీఐ బ్యాంకులో పెట్టుబడులు పెట్టమని ప్రభుత్వం ఆదేశిస్తే, ఎల్ఐసీ ఆ పని పూర్తి చేసింది. ఆ తర్వాత కొంతకాలం ఐడీబీఐ షేర్ రేటు స్టాక్ మార్కెట్లో పడిపోయినా, ఇప్పుడు ఎల్ఐసీ కొనుగోలు చేసిన రేటుకు ఒకటిన్నర రెట్లు పెరిగింది. ఇలా గతంలో కూడా గ్లోబల్ ట్రస్ట్ బ్యాంక్, యూటీఐ, సత్యం కంప్యూటర్స్ వంటి వాటి రేట్లు మార్కెట్లో తక్కువ ధర పలుకుతున్నప్పుడు ఎల్ఐసీనే కాక అనేక ఇతర సంస్థలు కూడా కొనుగోలు చేసి తాము లాభం పొందడమే కాక మార్కెట్‌లోనూ స్థిరత్వాన్ని నెలకొల్పారు. స్టాక్ మార్కెట్లను స్థిరంగా ఉంచడానికి ఎల్ఐసీ ఒక ప్రభుత్వరంగ సంస్థగాను, చిన్న మొత్తాలను పొదుపులుగా సేకరించి పెట్టుబడులుగా మార్చే సంస్థగాను ఇలాంటి పని బాధ్యతాయుతంగా నెరవేరుస్తూ ఉన్నది. అంతేగాక, కొత్తగా మార్కెట్‌లో నమోదవుతున్న కంపెనీలను ప్రోత్సహించడానికి కూడా ఎల్ఐసీ లాంటి సంస్థలు పరిమితులకు లోబడి ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో పెట్టుబడులు పెడుతూ ఉంటాయి. ఈ ధోరణిని అనుసరించి ప్రస్తుతం అదాని సంస్థలో ఎల్ఐసీ పెట్టినవి పెట్టుబడులే గాని నిధుల బదలాయింపు కాదు.ఎల్ఐసీ ఒక పటిష్టమైన ప్రభుత్వ రంగ సంస్థ. కేవలం 3.5శాతం మాత్రమే వాటాలను స్టాక్ మార్కెట్లో విక్రయించింది. రానున్న రోజుల్లో మరో 10శాతం వరకు వాటాలను మార్కెట్‌లో ఉంచాలని, ఆ తదుపరి కాలంలో మొత్తంగా 25శాతం వాటాలను మార్కెట్లో ఉంచాలని సెబీ నిబంధనలు ఉన్నవి. ఇలా వాటాల ఉపసంహరణ ప్రక్రియ కొనసాగితే ప్రైవేట్ పెట్టుబడి పెరిగిపోతే, ఆ తరువాతి నిర్ణయాల్లో అధికారులపై ప్రభావం కచ్చితంగా ఉంటుంది. అలాంటప్పుడు ఎల్ఐసీ పెట్టుబడులకు ఇప్పుడున్న నిబంధనలు వర్తింపజేయడానికి కష్టం అవుతుంది. అందుచేతనే కాబోలు ఇన్సూరెన్స్ చట్ట సవరణలను సమూలంగా మార్పు చేయాలని, తద్వారా ఇప్పుడు ఏదైతే సెక్షన్ 27ఏ పెట్టుబడులను నిర్దేశిస్తున్నదో, దానిని పూర్తిగా మార్చివేసి ఇష్టానుసారంగా ఇన్వెస్ట్‌మెంట్ చేసుకునే వెసులుబాటును కల్పించుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సఫలీకృతమైతే అప్పుడు ప్రభుత్వం లేదా ప్రైవేట్ ప్రాబల్యంతో జరిగే నిర్ణయాలు ఎల్ఐసీ పెట్టుబడులను కచ్చితంగా ప్రభావితం చేస్తాయి. ప్రస్తుతానికి ఎల్ఐసీ పూర్తి ప్రభుత్వ రంగ సంస్థగానే ఉన్నది కాబట్టి తన నిధుల ఇన్వెస్ట్‌మెంట్‌ను నిబంధనలకు లోబడే కంపెనీలలో పెట్టుబడులుగా పెడుతున్నది. డోనాల్డ్ ట్రంప్ అమెరికాకు రెండోసారి అధ్యక్షుడైన తర్వాత యునైటెడ్ స్టేట్స్ ట్రేడ్ రిప్రజెంటేటివ్స్ (యుఎస్‌టీఆర్) ద్వారా భారత ఇన్సూరెన్స్ మార్కెట్‌ను నిర్దేశిస్తున్న ఐఆర్‌డీఏఐకి సూచనలు చేసే సాహసం చేస్తున్నది. ఇలా విదేశీ ఆర్థిక పెట్టుబడి ప్రాబల్యం పెరిగిన దరిమిలా, స్వదేశంలో జరుగుతున్న పెట్టుబడులపై ఆరా తీస్తూ వాషింగ్టన్ పోస్టు సదరు కథనాన్ని ఆశ్రిత పెట్టుబడి బదలాయింపుగా ప్రచురించినట్లు మనకు అర్థమవుతోంది.

TO-DAY TELANGANA
Telugu News Paper
తెలుగు దినపత్రిక
నిజం మా నైజం

# ఆ అర్హత జగన్‌కు లేదు: మంత్రి సవిత



**అమరావతి, నవంబర్ 4:** మాజీ ముఖ్యమంత్రి వైఎస జగన్ మోహన్ రెడ్డి మొంథా తుఫాను బాధితులను పరామర్శించే అర్హత లేదని మంత్రి ఎస్ సవిత అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. తుఫాను ఎప్పుడు రాష్ట్రంపై ప్రభావం చూపు తన్నా ఆయన రాష్ట్రంలో ఉండరని విమర్శించారు. తుఫాను నష్టం అంచనాలు పూర్తయి కేంద్రానికి నివేదిక కూడా వెళ్లిపోయాక ఇప్పుడు పరామర్శ అంటూ జగన్ వెళుతున్నారని మండిపడ్డారు. రైతులను అప్పుడు ఇప్పుడు ఎప్పుడు ఆదుకున్న పార్టీ టీడీపీ, కూటమి ప్రభుత్వమే అని స్పష్టం చేశారు.జగన్ అధికారంలో ఉండగా అమరావతి రైతులను ముప్పుతిప్పలు పెట్టారని... ఇప్పుడు రైతుల పరామర్శ అంటారా అంటూ మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసీపీ హయంలో కేంద్రం ఇచ్చే సాయంతో కలుపుకుని ఏడాదికి ఇచ్చింది రైతుభరోసాగా రూ.13,500 మాత్రమే అని చెప్పుకొచ్చారు. కానీ కూటమి సర్కార్ ఏడాదికి రూ.20 వేలు అన్నదాత సుఖీభవ కింద అందిస్తోందని... రైతుల సంక్షేమం చూస్తోందని తెలిపారు. రైతు అమ్మిన ధాన్యానికి డబ్బులు ఇవ్వకుండా జగన్ సర్కార్ ఎగవేస్తే వాటిని కూటమి తీర్చిందని చెప్పారు. పంట కొనుగోలు చేసిన 24 గంటల నుంచి 48 గంటల్లోగా రైతుల ఖాతాల్లో డబ్బులు వేస్తోందని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఉల్లి రైతుల సమస్యలని ఏపీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి



**కడప, నవంబరు4 :** ఉల్లి రైతుల సమస్యలని ఏపీ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కడప ఎంపీ వైఎస్ అవినాశ్ రెడ్డి డిమాండ్ చేశారు. 17 వేల ఎకరాల్లో ఉల్లి రైతులు నష్టపోయారని పేర్కొన్నారు. కడప కలెక్టర్ శ్రీధర్‌ని ఇవాళ (మంగళవారం) కలిశారు ఎంపీ అవినాష్ రెడ్డి. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. కలెక్టర్‌ని కలిసి ఉల్లి రైతుల సమస్యలని వెంటనే పరిష్కరించాలని కోరానని చెప్పుకొచ్చారు. అక్టోబరులో కూడా ఈ విషయంపై కలెక్టర్ శ్రీధర్‌ని కలిశానని గుర్తుచేశారు అవినాశ్ రెడ్డి.ఆ జీవో రాలేదు.హెక్టార్‌కు రూ.50 వేల మద్దతు ధర ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. ఉల్లి రైతుల కోసం తక్షణం చర్యలు తీసుకుంటామని ప్రభుత్వం గతంలో చెప్పినా ఇప్పటిదాకా చర్యలు ఎందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. గతంలో కలెక్టర్‌ని కలిసినప్పుడు ఉల్లి రైతులని ఆదుకుంటామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. నెల రోజులు అయినా సంబంధిత జీవో కూడా రాలేదని... సీఎం దగ్గర ఫైల్ ఉందని కలెక్టర్ శ్రీధర్ చెబుతున్నారని తెలిపారు. రెండు వారాల్లో రైతులను ఆదుకోకపోతే ఆందోళన చేపడతామని చెప్పుకొచ్చారు అవినాశ్ రెడ్డి.ఫసల్ బీమాని వెంటనే చెల్లించాలి.ఫసల్ బీమాలో రైతుల కోసం రూ.173 కోట్లు వచ్చాయని కలెక్టర్ శ్రీధర్ చెబుతున్నారని అన్నారు. ఫసల్ బీమా పైసలని రైతులు ఎవరికీ ఇస్తున్నారో వివరాలు ఎందుకు చెప్పడం లేదని నిలదీశారు. 2024 ఖరీఫ్ వరకు పెండింగ్‌లో ఉన్న ఫసల్ బీమాని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలతో అన్ని రకాల పంటలు నీట మునిగాయని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో నష్టపోయిన రైతులకు 90 శాతం సబ్సిడీతో విత్తనాలు ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అదే విధానం అమలు చేయాలని కోరారు అవినాశ్ రెడ్డి.ధాన్యం కొనుగోలు చేయాలి.'ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వాన్ని కోరాం. ప్రభుత్వం అక్టోబరు 27వ తేదీ నుంచే ధాన్యం కొనుగోలు చేస్తామని చెప్పిందని.. అయినా ఇప్పటి దాకా ఎందుకు కొనుగోలు చేయలేదు. కడప జిల్లాలో 17 కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని ఏపీ సర్కార్ చెప్పింది. తక్షణం ప్రభుత్వం వెంటనే ధాన్యం కొనుగోలు చేయాలి. గత ప్రభుత్వంలో మూడు వారాల్లో దిగుబడి చేతికి వచ్చే పంటలపై గిట్టుబాటు ధర ప్రకటించేవారు. కానీ ఈ ప్రభుత్వంలో ఎలాంటి విధానం లేదు. గతంలో దళారులు కూడా ప్రభుత్వం ప్రకటించిన ధరకే ధాన్యం కొనుగోలు చేసేవారు. గిట్టుబాటు ధర ప్రకటించకపోవడం వల్ల తక్కువ ధరకే ధాన్యం అమ్ముకోవాల్సిన దుస్థితి ఏర్పడింది' అని ఎంపీ అవినాశ్ రెడ్డి పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే పాయం సంచలన కామెంట్స్
## ఉడత ఊపులకు భయపడేది లేదు

**మణుగూరు(భద్రాద్రి కొత్తగూడెం):** మాజీ ఎమ్మెల్యే రేగా కాం తారావు చేస్తున్న ఉడత ఊపులకు, తాటాకు చప్పుళ్లకు కాంగ్రెస్ నాయకు లుగానీ కార్యకర్తలు కానీ భయపడే పరిస్థితులు లేవని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. ఆయన క్యాంపు కార్యాలయంలో డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే పొదెం వీరయ్యతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పార్టీ ఫిరాయింపులో 100 కోట్ల బేరసారాలు ఆడి అడ్డంగా దొరికిన తెలంగాణ ద్రోహి రేగా అని, ఆయనకు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడే అర్హత లేదన్నారు.ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ కార్యాలయానికి సంబంధించిన చరిత్రను వివరించారు. స్థలం దానంగా ఇచ్చినప్పటి నుంచి భూమి పూజ, ప్రారంభోత్సవంతో పాటు ఇంటి పన్నుల వివరాలు అందరికీ తెలుసని, వాటి రశీదులు, కరెంటు బిల్లులు, అన్ని ధ్రువపత్రాలు ఉన్నాయని తెలిపారు. 2009లో రెడిమెడ్‌గా వచ్చిన నాయకుడు రేగాకు నియోజకవర్గ దిక్కులు కూడా తెలియవని, నా డు అతడిని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు కష్టపడి పార్టీ గెలిపిస్తే బేరసారాలు చేసి ఫార్టీ ఫిరాయించిన సంగతి అందరికీ తెలుసునన్నారు. ఆయన పార్టీ మారుతూ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల శక్తితో కట్టుకున్న భవనాన్ని కబ్జా చేశాడని ఆరోపించారు.



# జగన్ కాన్వాయ్ ఢీ పలువురికి గాయాలు



**కృష్ణా:** పెనమలూరు నియోజకవర్గంలో మాజీ సీఎం జగన్ కాన్వాయ్ అడ్డు అదుపు లేకుండా సాగుతోంది. ఈ నేపథ్యంలో ఉయ్యూరు మండలం గండిగుంట వద్ద కాన్వాయ్ వాహనాలు ఒక దాని కొకటి ఢీకొన్నాయి. దీంతో పలువురికి గాయాలు అయ్యాయి. ఈ మేరకు రహదారిపై భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి. వాహనాలు నిలిచిపోయాయి. ఎంత మ్మెర పెట్టుకుంటున్నా వినకుండా. జగన్ కాన్వాయ్ ఇష్టం వచ్చినట్లు ముందుకు సాగిందని పోలీసులు ఆరోపిస్తున్నారు. వైసీపీ నేతల అత్యుత్సాహం వల్లే ఇలాంటి ఘటనలు పునరావృతం అవుతున్నాయని స్థానికులు దుమ్మెత్తి పోస్తున్నారు.పోలీసుల నిబంధనలను వైసీపీ నేతలు ఉల్లంఘిస్తున్నారు. డీజే ఏర్పాటు చేయగా. అనుమతి లేదని పోలీసులు దాన్ని తీయించారు. దీంతో పోలీసులతో వాగ్వాదానికి దిగారు. నేతల తీరుతో హైవేపై వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. హైవేపై ట్రాఫిక్‌కు ఇబ్బంది కలిగించవద్దని పార్టీ నేతలకు పోలీసులు సూచించారు. అయితే గతంలో కూడా.. మాజీ సీఎం జగన్ పర్యటనలో ఇలాంటి వివాదాలు చోటుచేసుకున్నాయి. సత్తెనపల్లి పర్యటనలో భాగంగా ఓ వ్యక్తి కారు కిందపడి ప్రాణాలు కోల్పోయిన విషయం తెలిసిందే. వెంగళాయపాళెం గ్రామానికి చెందిన 50 ఏళ్ల చీలి సింగయ్య జగన్ కారు కిందపడి ప్రాణాలు విడిచారు. అలాగే.. అనంతపురం జిల్లా రాప్తాడులో పర్యటనలో కూడా వివాదం చోటుచేసుకుంది. జగన్ హెలికాప్టర్‌లో అక్కడికి చేరుకున్నారు. ఆయన చూడడానికి వందలాది వైసీపీ కార్యకర్తలు హెలికాప్టర్ వద్దకు దూసుకొచ్చారు. జనాలను పోలీసు సిబ్బంది నియంత్రించలేకపోయ్యారు. దీంతో జనం తాకిడితో హెలికాప్టర్ విండ్ షీల్డ్(అద్దాలు) ధ్వంసమైయ్యా యి.అయితే మాజీ సీఎం జగన్ పర్యటనలో.. ఘోరాలు, నేరాలు జరుగుతున్న ఆయన మాత్రం పర్యటనలు మానడం లేదు. పర్యటనల పేరుతో.. వైసీపీ కార్యకర్తల, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. వారి గురించి ఏమాత్రం శ్రద్ధ చూప కుండా. తన ఇష్టారాజ్యంగా పర్యటనలు చేస్తూ.. జగన్ ప్రమా దాలకు కారణమవుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. పర్యట న సమయంలో. పోలీసుల, అధికారుల నిబంధనలను పట్టించుకోకుండా. పర్యటనలు కొనసాగిస్తున్నారని మండిపడుతున్నారు.

# ప్రముఖులను విచారించండి



**కడప:** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాజీ మంత్రి వైఎస్ వివేకానంద రెడ్డి హత్య కేసు మరోసారి హాట్‌టాపిక్‌గా మారింది. ఈ కేసులో లోతైన దర్యాప్తు జరపాలన్న సునీత పిటిషన్‌పై ప్రత్యేక కోర్టులో విచారణ జరగగా, ఏ2 నిందితుడు సునీల్ యాదవ్ తన కౌంటర్‌ను దాఖలు చేశాడు. కౌంటర్‌లో సునీల్ యాదవ్ పలు ముఖ్యమైన విషయాలను ప్రస్తావించాడు. దర్యాప్తు కొనసాగించాలన్న సునీత పిటిషన్‌కు మద్దతు తెలిపారు. వివేకా కేసులో సంచలన అంశాలు వెలుగులోకి రావాలని, అనేకమంది ప్రముఖులను విచారించాల్సిన అవసరం ఉందని సునీల్ పేర్కొన్నాడు.కాగా, తన తండ్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో మరింత లోతైన దర్యాప్తు చేయాలంటూ సునీతారెడ్డి పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే. ఈ పిటిషన్‌పై విచారణ జరిపిన సీబీఐ కోర్టు.. నిందితులు కౌంటర్లు దాఖలు చేయాలని ఆదేశించింది. అయితే, సునీత దురుద్దేశంతో వ్యవహరిస్తున్నారని, తన వినతిని తిరస్కరించాలని నిందితులుగా ఉన్న ఏ5 నిందితుడు దేవిరెడ్డి శివ శంకర్ రెడ్డి, ఏ7 వైఎస్ భాస్కర్‌రెడ్డి, ఏ8 కడప ఎంపీ అవినాష్ రెడ్డి న్యాయస్థానంలో ఇటీవల కౌంటర్ దాఖలు చేశారు. అయితే.. తాజాగా, సునీత రెడ్డి వేసిన పిటిషన్‌పై తనకు అభ్యంతరం లేదని సునీల్ ప్రస్తావించడం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది.

# కల్పిత వీడియోలపై హోంమంత్రి అనిత కీలక వ్యాఖ్యలు



**అమరావతి, నవంబర్ 4:** తుళ్లూరు పోలీస్ సబ్ డివిజన్ నూతన కార్యాలయాన్ని హోంమంత్రి వంగలపూడి అనిత (మంగళవారం) ప్రారంభించారు. ఈ సందర్భంగా హోంమంత్రి మాట్లాడుతూ... తుళ్లూరు పోలీస్ సభ డివిజన్ కొత్త ఆఫీస్‌ను ప్రారంభించడం సంతోషంగా ఉందని.. దీని గురించి ప్రత్యేకంగా చెప్పుకోవాలని అన్నారు. 2014లో సీఎం చంద్రబాబు అమరావతి నిర్మాణం ప్రారంభించారని గుర్తుచేశారు. అయితే 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటి వరకు ఈ కార్యాలయం పూర్తి కాకుండా ఉందని తెలిపారు. రాజధాని కొరకు రైతులు ఉచితంగా భూములు త్యాగం చెయ్యడం గొప్ప విషయమన్నారు. అమరావతి రైతుల కష్టం.. ప్రతి ఫలమే ఇవాళ అందరూ చూస్తునారని హోంమంత్రి అన్నారు.ఈ బిల్డింగ్ పూర్తి చేయడానికి ఎస్పీ వకుల్ జిందల్, డీఎస్పీ మురళీ కృష్ణ చాలా కృషి చేశారని కొనియాడారు. పోలీస్ వ్యవస్థను బాగా బలోపేతం చేసేందుకు డీజీపీ కృషి చేస్తున్నారని తెలిపారు. పోలీసులకు కావాల్సిన అన్ని ఫెసిలిటీస్ కూడా ఈ ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని చెప్పారు. పోలీసులకు కోటి రూపాయలు వరకు భీమా కల్పిచామన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చాకే 6100 మంది కానిస్టేబుల్ ఉద్యోగాలు ఇచ్చామని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో ఒక్క కానిస్టేబుల్ ఉద్యోగం కూడా ఇవ్వలేదని విమర్శించారు. పోలీసు చనిపోతే.. వారి కుటుంబానికి అండగా ఉంటామని.. భీమా ద్వారా కనిష్టంగా రూ.15 లక్షలు ఇవ్వడం జరుగుతుందని వెల్లడించారు. ఈ సబ్ డివిజన్‌లో సిబ్బంది కొరత ఉందని.. త్వరలో అన్నీ ఫుల్ ఫిల్ చేస్తామని హోంమంత్రి స్పష్టం చేశారు.కల్పిత వీడియోల ద్వారా చాలా మంది ఇబ్బంది పెడుతున్నారని.. అలాంటి వాటిని ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ మధ్య కాలంలో ఉత్తర్‌ప్రదేశ్‌లో ఓ లారీపై రాళ్ళ వేసిన వీడియోను.. ఆంధ్రప్రదేశ్‌లో జరిగినట్లు వైసీపీ ప్రచారం చేసిందని మండిపడ్డారు. ఇలాంటి తప్పుడు వార్తలను ఏపీ పోలీసులు సమర్థవంతంగా ఎదుర్కొన్నారని తెలిపారు. టెక్నాలజీ ఉపయోగించి.. తప్పుడు వార్తలు స్ప్రెడ్ కాకుండా చూడాలని సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశించారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# గిరిజన ప్రాంతాల మహిళల సంక్షేమం కోసం ప్రత్యేక చర్యలు



**అమరావతి, నవంబరు4 :** గిరిజన ప్రాంతాల్లో ఉండే మహిళల సంక్షేమం కోసం ఏపీ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన సంక్షేమశాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణి వ్యాఖ్యానించారు. గిరిజన మహిళలు రక్తహీనతకి గురికాకుండా ప్రత్యేక శ్రద్ధ చూపామని పేర్కొన్నారు. సికిల్ సెల్ ఎనీమియాతో బాధపడుతున్న వారి కోసం విశాఖపట్నం కేజీహెచ్‌లో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాలింతలు, గర్భవతులకు సకాలంలో పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పుకొచ్చారు. (మంగళవారం) వెలగపూడిలో నిసచివాలయంలో మీడి యాతో మంత్రి గుమ్మిడి సంధ్యారాణి మాట్లాడారు.గిరిజన విద్యార్థుల సంక్షేమం కోసం ఈ ఏడాది తమ ప్రభుత్వం రూ.113 కోట్లు మంజూరు చేసిందని గుర్తుచేశారు. 30 గురుకుల పాఠశాలలు, 83 ఆశ్రమ పాఠశాలల్లో ఈ నిధులతో మౌలిక వసతులు కల్పించామని స్పష్టం చేశారు. గత ఏడాది రూ.155 కోట్లు మంజూరు చేశామని చెప్పుకొచ్చారు. గిరిజన ప్రాంతాల్లో ఈఎంఆర్ఎస్‌లతో కలిపి 199 గురుకుల పాఠశాలలు, 558 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్నాయని తెలిపారు. వీటన్నింటిలో పూర్తిగా మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి.స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా 2012 టాయిలెట్స్ మంజూరు చేశామని తెలిపారు. ఆర్వో ప్లాంట్‌లను ఏర్పాటు చేస్తున్నామని పేర్కొన్నారు. గత జగన్ ప్రభుత్వం ట్రైకార్ లోన్స్ ఇవ్వలేదని.. అయితే, తమ ప్రభుత్వం రూ.24 కోట్లతో గోకులాలు ఏర్పాటు చేసి గిరిజనులకు ఉపాధి కల్పిస్తున్నామని స్పష్టం చేశారు. పాడిపరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు స్వయం ఉపాధి ఉంటుందని నొక్కిచెప్పారు. ఇంటికి ఒక పారిశ్రామికవేత్త ఉండాలనేది సీఎం చంద్రబాబు ఆలోచన అని ఉద్ఘాటించారు మంత్రి గుమ్మిడి సంధ్యారాణి. పాడిపరిశ్రమ, పాల పరిశ్రమ అభివృద్ధి చెందితే గిరిజనులకు లబ్ధి చేకూరుతుందని వివరించారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధ్యాయుల పోస్టులని వెంటనే భర్తీ చేశామని తెలిపారు. పార్వతీపురం, మన్యం జిల్లాల్లో 150 మంది విద్యార్థులకు ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ కోచింగ్ ఇస్తున్నామని అన్నారు. గతంలో గిరిజన ప్రాంతాల్లో భూములు పొందేందుకు గిరిజన యువతులను పెళ్లిళ్లు చేసుకొని మోసం చేసేవారని... అటువంటి సంఘటనలు జరుగకుండా తమ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని మంత్రి గుమ్మిడి సంధ్యారాణి పేర్కొన్నారు.

# నకిలీ మద్యం కేసులో కీలక పరిణామం
## గోవాలో నకిలీ మద్యం డంప్




**విజయవాడ:** నకిలీ మద్యం కేసు రోజుకో మలుపు తీసుకుంటుంది. ఈ నేపథ్యంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. గోవాలో నకిలీ మద్యం కేంద్రాన్ని గుర్తించినట్లు సిట్ అధికారులు తెలిపారు. వైసీపీ హయాంలో జనార్ధన్?రావుతో కలిసి కేరళకు చెందిన జినేష్ అనే వ్యక్తి గోవాలో కల్తీ లిక్కర్ డంప్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. సౌత్ గోవా, నార్త్ గోవా, పనాజీ, మార్గావ్?లో కల్తీ లిక్కర్ విక్రయాలు జరిపినట్లు చెప్పారు. మరోవైపు నకిలీ మద్యం కేసు దర్యాప్తులో పలువురి పాత్రపై ఆధారాలు వెలుగులోకి వస్తున్నాయి.దీంతో నిందితుల జాబితా పెరుగుతోంది. ప్రస్తుతం నిందితుల సంఖ్య 23కు చేరింది. వీరిని విచారించి, అరెస్టు చేసేందుకు ఎక్సైజ్, సిట్ అధికారులు చర్యలు చేపట్టారు. నిందితులు అద్దేపల్లి జనార్ధన్‌రావు, జగన్మోహన్‌రావులకు వీరు పలురకాలుగా సాయం చేసినట్లు దర్యాప్తులో గుర్తించారు. కాగా, నకిలీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే.జోగి రమేష్, జనార్ధన్‌రావుల మధ్య సాగిన వాట్సప్ సంభాషణలు, అద్దేపల్లి సోదరులు జోగి రమేష్‌తో కలిసి ఉన్న ఫొటోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. జోగి రమేష్ మంత్రిగా ఉన్నప్పుడే నకిలీ మద్యం తయారీని చేపట్టినట్లు విచారణలో ప్రధాన నిందితుడు జనార్ధన్‌రావు వెల్లడించారు. రూ.3 కోట్ల ఆర్థిక సాయం చేస్తానని, ఆ డబ్బుతో ఆఫ్రికాలో డిస్టిలరీ ఏర్పాటు చేసుకోవచ్చని ఆశ పెట్టినట్లు చెప్పారు. మాజీ మంత్రి ప్రోద్బలంతోనే తయారీని చేపట్టామన్నారు. ఇందుకు సంబంధించి వీడియో, స్టేట్‌మెంట్లను ఇప్పటికే సిట్.. కోర్టుకు సమర్పించింది. ఈ నేపథ్యంలో జోగి రమేష్‌ను ఆయన సోదరుడు రామును పోలీసులు అరెస్ట్ చేశారు. దీనిలో భాగంగా విచారణ చేపట్టిన సిట్ అధికారులు గోవాలో కల్తీ లిక్కర్ డంప్‌ను గుర్తించారు.

# తిరువూరు వివాదాలపై టీడీపీ హై కమాండ్ దృష్టి



**అమరావతి, నవంబరు4:** తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావువిజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)ల మధ్య నెలకొన్న వివాదంపై తెలుగుదేశం పార్టీ హై కమాండ్ స్పెషల్ ఫోకస్ పెట్టింది. ఇందులో భాగంగానే టీడీపీ క్రమశిక్షణ కమిటీ ఇద్దరు నేతలని పిలిపించి మాట్లాడింది. ఈ సందర్భంగా ఇద్దరు నేతలకి టీడీపీ హై కమాండ్ కీలక ఆదేశాలు జారీ చేసింది.ఇద్దరి నేతల మధ్య అసలు వివాదం ఎందుకు వచ్చిందని ప్రశ్నల వర్షం కురిపించింది. ఈ క్రమంలోనే ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. దాదాపు నాలుగు గంటలసేపు క్రమశిక్షణ కమిటీ ముందు వివరణ ఇచ్చారు ఎమ్మెల్యే కొలికిపూడి. తిరువూరులో చోటు చేసుకున్న పరిణామాలపై క్రమశిక్షణ కమిటీ ముందు ఒక నివేదిక రూపంలో కొలికిపూడి వివరణ ఇచ్చారు. అనంతరం టీడీపీ కేంద్ర కార్యాలయం నుంచి కొలికిపూడి శ్రీనివాసరావు వెళ్లిపోయారు.టీడీపీ క్రమశిక్షణ కమిటీ ముందు కేశినేని శివనాథ్ వివరణ.అలాగే, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్ (చిన్ని)తో కూడా టీడీపీ క్రమశిక్షణ కమిటీ మాట్లాడింది. ఈ క్రమంలోనే కేశినేని శివనాథ్ కూడా తన వాదనని క్రమశిక్షణ కమిటీకి చెప్పుకున్నారు. ఏ సమస్య ఉన్నా హైకమాండ్‌కి తెలియజేయాలని కేశినేని శివనాథ్‌ని ఆదేశించింది టీడీపీ క్రమశిక్షణ కమిటీ. మరో వైపు. నెల్లూరు జిల్లా కావలి రాజకీయాలపై టీడీపీ అధిష్టానం ఫోకస్ పెట్టింది. గత ఐదేళ్లు రైతులు ఇబ్బందులు పడుతుంటే అవినాశ్ రెడ్డి కళ్లకు గంతలు కట్టుకుని ఉన్నారా..? అని ప్రశ్నించారు. నష్టపరిహారం ఫైళ్లు పెండింగ్‌లో పెట్టింది కూటమి ప్రభుత్వం కాదని%ొ% గత జగన్ ప్రభుత్వ గందరగోళ విధానాలేనని ఎద్దేవా చేశారు. రైతుల పేరు చెప్పుకుంటూ రాజకీయ లాభం చూడటం అవినాశ్‌రెడ్డి స్వభావమని విమర్శించారు. సీఎం చంద్రబాబు గురించి మాట్లాడే కనీస అర్హత అవినాశ్‌రెడ్డికి లేదని ఫైర్ అయ్యారు. రైతుల కోసం కూటమి ప్రభుత్వం పని చేస్తోందని ఉద్ఘాటించారు. అన్నదాతలకు అందచేస్తున్న పథకాలు, ధరలు తగ్గినప్పుడు వారికి ఇస్తున్న పరిహారాలు వైసీపీ నేతల కళ్లకు కనపడటం లేదా..? అని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశ్నల వర్షం కురిపిం చారు.ఈ క్రమంలోనే కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి కి టీడీపీ అధిష్టానం నుంచి పిలుపువచ్చింది. ఎమ్మెల్యేపై స్థానిక టీడీపీ నేతల ఫిర్యాదుల మేరకు హై కమాండ్ పిలిచినట్లు తెలుస్తో ంది. ఇటీవల కావలిలో జరిగిన పరిణామాలపై టీడీపీ అధిష్టానం ఆగ్రహం వ్యక్తం చేసింది. టీడీపీ ఏపీ అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుతో కావలి ఎమ్మెల్యే భేటీ అయ్యారు. కావలి టీడీపీలో చోటు చేసుకున్న పరిణామాలను అడిగి పల్లా శ్రీనివాసరావు తెలుసుకున్నారు. ఇటీవల మరణించిన సుబ్బనాయుడుతో తనకు విభేదాల్లేవని పల్లా శ్రీనివాసరావుకు స్పష్టం చేశారు ఎమ్మెల్యే ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి.

# 160 సీట్లకు పైగా గెలుస్తాం అమిత్‌షా స్పష్టీకరణ

**దర్భంగా:** బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఘనవిజయం సాధిస్తుందని కేంద్ర హోం మంత్రి అమిత్‌షా ధీమా వ్యక్తం చేశారు. అధికార ఎన్డీయే 160కి పైగా సీట్లలో గెలుస్తుందని, ముఖ్యమంత్రి నితీష్ కుమార్ నాయకత్వంలో తుదుపరి ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. ఇక్కడ నితీష్ కుమార్ సీఎం అని, అక్కడ నరేంద్ర మోదీ ప్రధాని అని, సీఎం సీటు కానీ పీఎం సీటు కానీ ఖాళీగా లేదని మంగళ వారంనాడు ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో అమిత్‌షా తెలిపారు. బిహార్ ఎన్నికల ప్రచారంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై రాహుల్ గాంధీ, మల్లికార్జున్ ఖర్గే వ్యక్తిగత దాడికి పాల్పడుతున్నారని అమిత్‌షా విమర్శించారు. ఓట్ల కోసం మోదీ భరతనాట్యం చేయడానికి కూడా సిద్ధమేనని రాహుల్ మాట్లాడ టం, పెళ్లి వేడుకలకు మోదీ ప్రచారం చేస్తున్నట్టు ఉందంటూ ఖర్గే వ్యాఖ్యానించడాన్ని తప్పుపట్టారు. కాంగ్రెస్ నిరాశానిస్పృలతో ఉందనడానికి ఈ వ్యాఖ్యలే నిదర్శనమని అన్నారు. మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ప్రజలకు చేరువకాలేదని, మోదీ కూడా అలాగే ఉండాలని కాంగ్రెస్ భావిస్తోందని అన్నారు. మోదీ ఎందుకు ప్రచారం చేయకూడదని ప్రశ్నించారు. ఎన్నికలంటేనే ప్రజాస్వామ్య పండుగ అని, ప్రజలకు చేరువకావడం నాయకుడి కర్తవ్యమని చెప్పారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి మోదీపై వ్యక్తిగత విమర్శలు చేయడం కాంగ్రెస్ నేతలకు పరిపాటిగా మారిందని, ఇలా చేసిన ప్రతిసారి బీజేపీకి ప్రజలు ఘనవిజయం కట్టబెట్టారని, ఈసారి కూడా అదే జరుగుతుందని, కాంగ్రెస్‌కు భంగపాటు తప్పదని అన్నారు.



ఎస్ఐఆర్‌పై.ఎస్ఐఆర్ ఒక్క ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాల్లోనే జరగడం లేదని, దశలవారిగా జరుగుతోందని అమిత్‌షా అన్నారు. 1955 నుంచి ఓటర్ల జాబితా సమగ్ర సవరణ 11 సార్లు జరిగిందని చెప్పారు. బిహార్ ఓటర్ల జాబితాలో 65 లక్షల మంది ఓటర్లను తొలగించడంపై అడిగినప్పుడు, అనర్హులను ఈసీ గుర్తిస్తుందని, తాము కాదని చెప్పారు. 18 ఏళ్లు, ఆపైబడిన ఓటర్లను మాత్రమే నమోదు చేయడం ఈసీ బాధ్యత అని అన్నారు.సంక్షేమ పథకాలు ఎన్నికలను దృష్టిలో పెట్టుకునే చేపడుతున్నారనే విమర్శలపై స్పందిస్తూ, కుల, మత ప్రసక్తి లేకుండా సమాజంలోని అన్ని వర్గాల సాధికారతకు ఎన్డీయే కట్టుబడి ఉందని చెప్పారు. మహిళలు, యువకులు, రైతులు కుల ఫార్ములాలోకి రారని, అది సామాజిక ఫార్ములా అని అన్నారు. దళితులు, వెనుకబడిన తరగతుల వారు, రైతులు, పేద కూడా ఇందువల్ల లబ్ధి పొందుతున్నారని, కులమనేది ప్రాతిపదిక కాదని, సమ్మిళిత జాతీయాభివృద్ధి ప్రాతిపదిక అని వివరించారు.

# సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడింది

**బెంగళూరు:** కేవలం సబ్సిడీలకోసం సినిమా తీయవద్దని, ఇటీవల సినిమాల్లో సామాజిక స్పృహ కొరవడిందని, మంచి సినిమాలు తీసి రాయితీ పొందాలని సీఎం సిద్దరామయ్యపిలుపునిచ్చారు. ఇకపై ప్రతి ఏడాది సినిమా పురస్కారాలు ఇస్తామన్నారు. మైసూరులో సోమవారం ఏర్పాటైన 2018, 2019 వార్షిక రాష్ట్ర సినిమా పురస్కారాలు ప్రదానం చేశారు. సీఎం మాట్లాడుతూ కన్నడ కంఠీరవుడు డాక్టర్ రాజ్‌కుమార్ వెండితెరపైన మాత్రమే కాక నిజజీవితంలోనూ విలువలు పాటించారన్నారు.ఈ కారణంగానే నేటికీ ఆయన ప్రజల హృదయాలలో ఉన్నారన్నారు. సినిమా అత్యంత ప్రభావమైన మాధ్యమమని సమాజంపై ఎంతో ప్రభావం చూపుతుందన్నారు. ఈ కారణంగా సినిమాతారలు తెరపై మాత్రమే కాకుండా నిజజీవితంలోనూ అంతే విలువలతో ఉండాలని అభిలషించారు. సమాజాన్ని తీర్చేటటువంటి సినిమాలు ఎక్కువగా రావాలన్నారు. తమ ప్రభుత్వం కన్నడ సినిమా రంగానికి ఆరోగ్యకరమైన ప్రగతికి మద్దతు ఇస్తోందన్నా రు. మంచి సినిమాలు తీసి ప్రజలు మెచ్చేలా ఉండాలని తద్వారా రాయితీ ఇచ్చినదానికి సార్థకత లభిస్తుందన్నారు.బకాయిపడ్డ అన్ని సంవత్సరాల సబ్సిడీని ఒకేసారి విడుదల చేస్తామన్నారు. మైసూరులో అంతర్జాతీయ నాణ్యతా ప్రమాణాలతో కూడిన



ఫిలింసిటీ రూపొంది ంచేందుకు 160 ఎకరాల స్థలాన్ని సమాచా రశాఖకు అప్పగించామన్నారు. రెండు నెలల్లో చట్టప్రక్రియ పూర్తి చేసి ఫిలింసిటీ నిర్మాణ పనులు ప్రారంభం అవుతాయన్నారు. గత ప్రభుత్వం ఆయా సంవత్సరాలలో సినిమా పురస్కా రాలు ఇవ్వకపోవడంతో 2018 నుంచి పురస్కారాల ప్రదానం సాధ్యం కాలేదన్నారు.ఇకపై ఇలా పొరపాట్లు జరగకు ండా ప్రతి ఏటా పురస్కారాలు ఇస్తామన్నారు. ఏ సంవత్సరం అవార్డులను మరుసటి ఏడాది ఇవ్వడం మాత్రమే అర్థపూర్ణం అవుతుంద న్నారు. గతంలో సినిమాల సంఖ్య తక్కువగా ఉండేదని, తానుకూడా చూసినవాటినే చూసేవా డినన్నారు. ఇప్పుడు లెక్కకు మిక్కిలి సినిమాలు వస్తున్నాయని, అయితే సామాజిక స్పృహ, నాణ్యత తక్కువగా ఉన్నాయని అందుకే సినిమాలు చూసేది తగ్గిం చానన్నారు. కార్యక్రమంలో మంత్రి మహదేవప్ప పాల్గొన్నారు.

# నీతీశ్ ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోంది

**బిహార్ :**నీతీశ్‌కుమార్ నేతృత్వంలోని ప్రభుత్వం బిహార్ యువతను లేబర్లుగా మార్చుతోందని లోక్‌సభ ప్రతిపక్షనేత రాహుల్‌గాంధీ ఆరోపించారు. యువత ప్రశ్నించకుండా ఉండేందుకు సోషల్ మీడియా రీల్స్ మోజులో ముంచాలని ప్రధాని నరేంద్ర మోదీ చూస్తున్నారని ఆక్షేపించారు. ఔరంగబాద్‌లో నిర్వహించిన ఎన్నికల ర్యాలీలో రాహుల్ పాల్గొన్నారు. బిహార్‌లో పరీక్ష పత్రాలు లీక్ కావడం వల్ల సంపన్నుల విద్యార్థులకు లబ్ధి చేకూరుతోందని ఆరోపించారు. బిహార్‌లో ఎన్డీఏ గెలవదని తెలిసి మోదీ, అమిత్ షా ఓటు చోరీకి పాల్పడుతున్నారని రాహుల్ ఆరోపించారు. బిహార్ లో ఇండియా కూటమి గెలిస్తే ఎస్సీ, ఎస్టీ, బీసీలతో ప్రభుత్వం ఏర్పడుతుందని స్పష్టం చేశారు. విద్య, ఆరోగ్యం, ఉపాధి సంబంధిత సమస్యల గురించి యువత ప్రశ్నలు లేవనెత్తకుండా ఉండటానికి, సోషల్ మీడియాలో రీల్స్ తయారు చేయడంలో బిజీగా ఉండాలని మోదీ కోరుకుంటున్నట్లు రాహుల్ ఆరోపించారు. యువతలో సోషల్? మీడియా వ్యసనాన్ని ప్రోత్సహిస్తున్నారని మండిపడ్డారు. వారు రీల్స్, , తయారీకి బానిస కావాలని కోరుకుంటున్నారన్నారని విమర్శించారు. బిహార్‌లో రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్డీఏ గెలవదని మోదీకి, అమిత్ షాకు తెలుసు. ఓట్లను దొంగిలించడం, వారు గెలవడానికి ఒకే ఒక మార్గం. 'ఓట్ చోర్ గద్దీ ఛోడ్'. వారు మహారాష్ట్ర, హరియాణాలో ఓట్లను దొంగిలించారు. లోక్‌సభ ఎన్నికలనూ దొంగిలించారు. ఇప్పుడు బిహార్‌లో ఓట్ల చోరీకి ప్రయత్నిస్తున్నారు. కానీ బిహార్ ప్రజలు అప్రమత్తంగా ఉన్నారు. వారి నుంచి ఓట్లను ఎవరూ దొంగిలించలేరు.ు రాహుల్‌గాంధీ, లోక్‌సభ ప్రతిపక్షనేతబిహార్ యువతను దేశ కార్మిక శక్తిగా



మార్చారు!"గత 20 సంవత్సరా లుగా నీతీశ్ ప్రభుత్వాన్ని నడుపుతున్నారు కానీ అది అభివృద్ధి చెందడం లేదు. నేను భారతదేశంలోని ప్రతి రాష్ట్రంలో పర్యటిస్తున్నాను. కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, అరుణాచల్, అసోం, జమ్మూ కశ్మీర్, లద్దాఖ్ ఇలా నేను ఎక్కడికి వెళ్ళినా, బిహార్ యువతను నేను గమనిస్తున్నాను. మీరందరూ కష్టపడి పనిచేస్తారు. భారీ భవనాలు, మౌలిక సదుపాయాలు, వంతెనలు, సొరంగాలు వాటిని ఎవరు నిర్మిచేంది బిహార్ యువతే. నీతీశ్ మిమ్మల్ని దేశ కార్మిక శక్తిగా మార్చారు. మీరు ఎక్కడికి వెళ్ళినా కార్మికులుగా పనిచేయాలి. మీరు కోరుకుంటున్న భవిష్యత్తు ఇదేనా? మీ జీవితాంతం శ్రమతో గడపాలనుకుంటున్నారా" అని రాహుల్ యువతను ప్రశ్నించారు. ఇదిలా ఉండగా పేద రైతుల నుంచి భూమిని లాక్కొని అదానీకి ఎకరానికి రూపాయి ధరకు ఇచ్చినట్లు రాహుల్ ఆరోపించారు. 'బిహార్‌లో ఫ్యాక్టరీ నిర్మించడానికి భూమి అందుబాటులో ఉండదు, కానీ అదానీకి ఇవ్వడానికి మాత్రం ఉందా' అని రాహుల్ మండిపడ్డారు.

# గెలిస్తే మహిళలకు ఏటా రూ.30వేల సాయం


**బిహార్ :**తొలి విడత పోలింగ్‌కు 2 రోజుల ముందు బిహార్‌లోని విపక్ష 'మహా గఠ్‌బంధన్' కూటమి సీఎం అభ్యర్థి, ఆర్‌జేడీ అగ్రనేత తేజస్వి యాదవ్ సంచలన ప్రకటన చేశారు. తాము అధికారంలోకి వస్తే రాష్ట్రంలోని ప్రతీ మహిళకు ఏటా రూ.30వేల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని వెల్లడించారు. వచ్చే సంవత్సరం మకర సంక్రాంతి రోజున (జనవరి 14న) 'మై బహిన్ యోజన' ద్వారా మహిళలకు రూ.30వేలను అందిస్తామని తెలిపారు. మంగళవారం పట్నాలో విలేకరుల సమావేశంలో తేజస్వి యాదవ్ ఈ వివరాలను చెప్పారు. మరోవైపు 'ముఖ్యమంత్రి మహిళా రోజ్‌గార్ యోజన' ద్వారా సొంత వ్యాపారాలు చేసుకునేందుకు కోటి మందికిపైగా మహిళలకు రూ.10వేల ఆర్థికసాయం చేస్తామని ఎన్‌డీఏ కూటమి హామీ ఇచ్చింది. దీనికి కౌంటర్‌గానే మహిళలకు ఏటా రూ.30వేల సాయాన్ని అందించే హామీని తేజస్వి ఇచ్చినట్లు తెలుస్తోంది.రైతులు, ప్రభుత్వ ఉద్యోగులకు కీలక హామీలుప్రతిపక్ష సీఎం అభ్యర్థి తేజస్వి యాదవ్ మరిన్ని కీలక హామీలు కూడా ఇచ్చారు. కనీస మద్దతు ధర(ఎంఎస్‌పీ)కు అదనంగా, క్వింటాలు వరి ధాన్యానికి రూ.300 చొప్పున, క్వింటాలు గోధుమలకు రూ.400 చొప్పున రైతులకు బోనస్‌గా చెల్లిస్తామన్నారు. పంట సాగు కోసం రైతులకు ఉచితంగా విద్యుత్‌ను అందిస్తామని తెలిపారు. పోలీసులు,



ఆరోగ్య కార్యకర్తలు, టీచర్లు సహా ప్రభుత్వ ఉద్యోగులు అందరికీ హోం క్యాడర్‌కు 70 కి.మీ లోపు ఏరియాలోనే బదిలీలు జరిగేలా చూస్తామని తేజస్వి చెప్పారు. ఈవిషయాన్ని తమ మేనిఫెస్టోలో కూడా ప్రస్తావించామని గుర్తు చేశారు.నవంబరు 18న ప్రమాణ స్వీకారం చేస్తాం'మేం రాష్ట్రవ్యాప్తంగా ముమ్మర ప్రచారం చేస్తున్నాం. తొలి విడత ఎన్నికల ప్రచారానికి ఇదే చివరి రోజు. ఎక్కడ చూసినా ప్రజలు మార్పును కోరుకుంటున్నారు. ఈసారి తప్పకుండా ప్రభుత్వం మారుతుంది. గత 20 ఏళ్లుగా అధికారంలో ఉన్న వాళ్లకు ఓటమి తప్పదు. ఈ ఎన్నికల్లో మేం గెలవబోతున్నాం. బిహార్ ప్రజలు గెలవబోతున్నారు. నవంబరు 18న మేం ప్రమాణ స్వీకారం చేస్తాం' అని తేజస్వి వ్యాఖ్యాని ంచారు. కాగా, బిహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి విడత పోలింగ్ నవంబరు 6న, రెండో విడత పోలింగ్ నవంబరు 11న జరగనున్నాయి.ఫలితాలు నవంబరు 14న విడుదల అవుతాయి.

# ప్రపంచాన్ని 150 సార్లు పేల్చగల అణ్వస్త్రాలు ఉన్నాయి

**న్యూయార్క్:** అణ్వాయుధ పరీక్షలు చేపట్టేందుకు జారీ చేసిన ఆదేశాలను అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మరోసారి సమర్థించుకున్నారు. అమెరికా వద్ద పుష్కలమైన అణ్వాయుధాలు ఉన్నాయని, ఈ ప్రపంచాన్ని 150 సార్లు పేల్చేంతగా ఆయుధాలు ఉన్నట్లు ఆయన అన్నారు. అయితే వాటిని యాక్టివ్ ట్రయల్స్ ద్వారా మెంటేన్ చేయాల్సి ఉందన్నారు. సీబీఎస్ ఛానల్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. 30 ఏళ్ల తర్వాత మళ్లీ ఎందుకు అణ్వాయుధ పరీక్షలకు ఆదేశాలు జారీ చేశారని అడిగిన ప్రశ్నకు ట్రంప్ ఈ రకంగా బదులిచ్చారు.ఆ అణ్వాయుధాలు ఎలా పనిచేస్తున్నాయో తెలుసుకోవాలని, ఇతర దేశాల తరహాలో తాము కూడా న్యూక్లియర్ వెపన్స్ పరీక్షిస్తామని, ప్రస్తుతం తాము మాత్రమే టెస్ట్ చేయడం లేదని, పరీక్షలు చేపట్టని దేశాల జాబితాలో తాము ఉండడం తనకు ఇష్టం లేదని ట్రంప్ అన్నారు. అమెరికా చివరిసారి 1992లో అణ్వాయుధాన్ని పరీక్షించింది. ఒకవేళ మళ్లీ పరీక్షలు నిర్వహించాలంటే, వందల



మిలియన్ల డాలర్లు ఖర్చు అవుతుందని భావిస్తున్నారు. ట్రంప్ ఇచ్చిన ఆదేశాల్లో నిజమైన న్యూక్లియర్ పరీక్షలు ఉండవని ఎనర్జీ మంత్రి క్రిస్ రైట్ క్లారిటీ ఇచ్చారు. వాటిని నాన్ క్రిటికల్ పరీక్షలుగా పిలుస్తున్నట్లు చెప్పారు.రష్యా, చైనా దేశాలు సీక్రెట్‌గా అణు పరీక్షలు చేపడుతున్నట్లు ఇటీవల ఆరోపించిన విషయం తెలిసిందే. కానీ ఆ రెండు దేశాలు తమ చివరి అణు పరీక్షలను 1990 దశకంలోనే నిర్వహించినట్లు తెలుస్తోంది. ఇటీవల నిర్వహించిన బురవెస్నిక్ క్రూయిజ్ క్షిపణి, పోసిడాన్ టార్పిడో పరీక్షల్లో అణ్వాయుధం వాడలేదని క్రెమ్లిన్ ప్రతినిధి దిమిత్రి పీస్కోవ్ తెలిపారు. ఒకవేళ ఇతర దేశాలు అణు పరీక్షలు నిర్వహిస్తే దాని ఆధారంగా తాము చేపడుతామని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ పేర్కొన్నారు.

# బంగ్లా ప్రభుత్వ సంచలన నిర్ణయం పాఠశాలల్లో ఆ టీచర్ల నియామకాలు బంద్

**బంగ్లాదేశ్ :**ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అక్కడి పాఠశాలల్లో మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేస్తున్నట్లు బంగ్లా తాత్కాలిక ప్రభుత్వం ప్రకటించింది. ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో మ్యూజిక్, డ్యాన్స్ టీచర్లను నియమించాలని అక్కడి విద్యా మంత్రిత్వశాఖ ఇటీవల నిర్ణయం తీసుకుంది. అయితే ఈ చర్యలను ఇస్లాం వ్యతిరేక అజెండాగా అభివర్ణించిన కొందరు ఛాందసవాదులు యూనస్ సర్కార్‌పై తీవ్ర ఒత్తిడి తెచ్చారు. దీంతో ప్రభుత్వ పాఠశాలల్లో కొత్తగా సృష్టించిన మ్యూజిక్, పీఈటీ ఉపాధ్యాయుల పోస్టులను రద్దు చేస్తున్నట్లు బంగ్లాదేశ్ విద్యాశాఖ అధికారి మసూద్ అక్తర్ ఖాన్ ప్రకటన విడుదల చేశారు. ఈ పోస్టులను రద్దు చేయడానికి గల కారణాలను మీడియా ప్రశ్నించింది. ఆయన మాత్రం సమాధానం ఇవ్వడానికి నిరాకరించారు. బంగ్లాదేశ్ లో అక్కడి ఇస్లాం ఛాందసవాదుల చర్యలస్థానిక మీడియా వర్గాలు పలు కథనాలను వెల్లడించాయి. యూనస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి బంగ్లాలో ప్రభుత్వ నిర్ణయా ల్లో ఈ ఛాందసవాదుల జోక్యం పెరిగిపోతోందని తెలిపాయి. ప్రభుత్వ నిర్వహణలోని ప్రాథమిక పాఠశాలల్లో కేవలం మతపరమైన టీచర్లనే నియమించాలని.. మ్యూజిక్, పీఈటీ టీచర్ల నియామకాలను రద్దు చేయాలని డిమాండ్ చేస్తున్నారని స్థానిక మీడియా కథనాలు వెల్లడించింది.తమ డిమాండ్లు నెరవేర్చకపోతే వీధుల్లోకి వచ్చి నిరసన చేపడతామని బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఇటీవల బంగ్లాలో మహిళలకు సమాన హక్కుల కోసం చేసిన సిఫార్సులను కూడా ఇస్లామిస్ట్ గ్రూప్ హెఫాజత్-ఎ-ఇస్లాం అనే సంస్థ తీవ్రంగా ఖండించింది. దానికి వ్యతిరేకంగా పలు ప్రాంతాల్లో భారీ ర్యాలీలు నిర్వహించింది. బంగ్లాదేశ్ కూడా ఆఫ్ఘనిస్థాన్ తరహాలో మహిళల పట్ల వివక్షత చూపే దిశగా అడుగులు వేస్తుందని అక్కడి మీడియా వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.




# హిందుజా గ్రూప్ ఛైర్మన్ కన్నుమూత

**న్యూఢిల్లీ:** ప్రముఖ వ్యాపార సంస్థ హిందుజా గ్రూప్ ఛైర్మన్ గోపీచంద్ పి హిందుజా కన్నుమూ శారు. ఆయన వయస్సు 85 సంవత్సరాలు. లండన్‌లోని ఆసుపత్రిలో ఆయన తుది శ్వాస విడిచిన ప్పుడు కుటుంబ వర్గాలు తెలిపాయి.హిందుజా సోదరులలో అగ్రజుడైన గోపీచంద్ చాలాకాలంగా అస్వస్థతతో ఉన్నారు. వాణిజ్య వర్గాల్లో 'జీపీ'గా పేరుపొందిన ఆయన హిందుజా కుటుంబంలో రెండో తరానికి చెందిన వారు. 2023 మేలో తన సోదరుడు శ్రీచంద్ మరణాంతరం గ్రూప్ సంస్థలకు ఛైర్మన్‌గా ఆయన బాధ్యతలు చేపట్టారు. గోపీచంద్‌కు భార్య సునీత, కుమారుడు సంజయ్, ధీరజ్‌లు ఉన్నారు.గోపీచంద్ 1959లో ముంబై జైహింద్ కాలేజీలో గ్రాడ్యుయేట్ పట్టా పొందారు. 1959లో ఫ్యామిలీ బిజినెస్‌లో చేరారు. ఇండో-మిడిల్ ఈస్ట్ ట్రేడింగ్ ఆపరేషన్ల విషయంలో కీలకంగా వ్యవహరించారు.



# కోడ్ ఉల్లంఘన కేంద్ర మంత్రిపై కేసు

**పాట్నా:** బిహార్ ఎన్నికల ప్రచారంలో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడంతో కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి, జేడీయూ నేత లలన్ సింగ్ పై పాట్నా జిల్లా యంత్రాంగం ఎఫ్ఐఆర్ నమోదు చేసింది. వీడియా నిఘా టీమ్ నుంచి ఫుటేజ్‌ను సమీక్షించిన అనంతరం ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘించారనే కారణంగా భారతీయ నాగరిక్ సురక్షా సంహిత, ప్రజాప్రాతినిధ చట్టం కింద లలన్ సింగ్‌పై అధికారులు కేసు నమోదు చేశారు.మొకామా ప్రాంతంలో జేడీయూ అభ్యర్థి అనంత్ సింగ్ తరఫున లలన్ సింగ్ ఇటీవల ప్రచారంలో పాల్గొన్నారు. ఆ సందర్భంగా పోలింగ్ రోజున విపక్ష నేతలను ఇళ్ల నుంచి బయటకు రానీయరాదని, ఇళ్లకు తాళాలు వేయాలని సూచించారు. నాయకులను ఓటు వేయకుండా అడ్డుకోవాలని, వాళ్లు ఒకవేళ రచ్చచేస్తే ఓటు వేయడానికి తీసుకు వెళ్లి తిరిగి ఇంటికే పరిమితం చేయాలని అన్నారు. ఇందుకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.కాగా, కేంద్ర మంత్రి మాట్లాడిన వీడియోను ఆర్జేడీ ప్రతినిధి ప్రియాంక భారతి సోషల్ మీడియాలో షేర్ చేశారు. ఎన్నికల కమిషన్‌ను బలహీనపరిచేలా లలన్ సింగ్ చర్యలు ఉన్నాయని, బహిరంగంగా ఓటర్లను కేంద్ర మంత్రి బెదిరిస్తుంటే ఈసీ ఎందుకు మౌనంగా ఉందని ఆమె ప్రశ్నించారు. మొకామాలో ఇటీవల దులార్ చంద్ యాదవ్ అనే జన్‌సురాజ్ కార్యకర్త హత్యకు గురికావడంతో అనంత్ సింగ్‌ను పోలీసులు నిర్బంధంలోకి తీసుకున్నారు. ప్రస్తుతం ఆయన బేవుర్ జైలులో



# లక్షన్నర రావాల్సింది రూ. 2 నష్ట పరిహారం

**మహారాష్ట్ర :** రేయింబవళ్లు కష్టపడి రైతులు పంటలను పండిస్తుంటారు. అయితే కొన్నిసార్లు ఇక చేతికి వచ్చిన పంట. వర్షం కారణంగా దెబ్బతింటుంది. దీంతో రైతుల వేదన వర్ణనాతీతం. వారి బాధలో కొంతైనా తీర్చేందుకు ప్రభుత్వాలు ఆర్థిక సాయం చేస్తుంటాయి. తాజాగా మహారాష్ట్ర ప్రభుత్వం కూడా రైతులకు నష్టపరిహారం విడుదల చేసింది. అయితే ఓ రైతుకు కేవలం రూ. 2.30 మాత్రమే రావడంతో కన్నీరు పెట్టుకున్నాడు. అంతేకాక ఈ ఘటన రాష్ట్రంలో తీవ్ర సంచలనం సృష్టించింది. వాస్తవానికి సదరు రైతుకు రూ.1.5 లక్షలకు పైగా పంట బీమా పరిహారం రావాల్సి ఉన్నా.. ఇంత తక్కువ మొత్తం జమ కావడం అందరిని ఆశ్చర్యానికి గురి చేస్తుంది. హారాష్ట్ర లోని పాల్ఘర్ జిల్లా శిలోత్తర్ గ్రామానికి చెందిన రైతు మధుకర్ బాబూరావు పాటిల్ ఈ చేదు అనుభవం ఎదుర్కొన్నారు. ఆగ్రో అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ మంత్రిత్వ శాఖ జారీ చేసిన రసీదు ప్రకారం. పీఎం ఫసల్ బీమా యోజనకింద పాటిల్ తన 2.51 హెక్టార్ల భూమికి రూ.1,53,110 పరిహారం పొందాల్సి ఉంది. ఈ ఏడాదికి గాను రూ.1,148.32 ప్రీమియం కూడా ఆ రైతు చెల్లించాడు. ఈ క్రమంలో ఇటీవల కొన్ని రోజుల నుంచి పంట నష్టపరిహారంకు సంబంధించిన డబ్బులు రైతుల అకౌంట్లలో పడుతున్నాయి. అలానే శుక్రవారం పాటిల్‌కు డబ్బులు క్రెడిట్ అయినట్లు మెసేజ్ వచ్చింది. అయితే ఆ సందేశం చూసిన పాటిల్ షాకయ్యాడు. ఆయనకు కేవలం రూ.2.30 మాత్రమే తన ఖాతాలో జమ అయినట్లు అందులో చూపింది..



TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పశువులు ఆరోగ్యంగా ఉండేలా జాగ్రత్తలు తీసుకోండి

- **గుండ్రెడ్డిపల్లి లో విజయవంతంగా ఉచిత పశు వైద్య శిబిరం**



**దుబ్బాక: నవంబర్, 4 :**పశువులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలంటే వాటి పట్ల ఎప్పటికప్పుడు జాగ్రత్తలు తీసుకోవడం చాలా ముఖ్యం అని జిల్లా పశు వైద్యాధికారి డాక్టర్ వెంకటయ్య తెలిపారు. మంగళవారం ఇంటర్ నేషనల్ లయన్స్ క్లబ్స్ 320 డి డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఫర్ వెటర్నరీ క్యాంప్స్ లయన్ డాక్టర్ లింగమూర్తి జన్మదినం సందర్భంగా గుండ్రెడ్డిపల్లి లో ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురీ కృష్ణారెడ్డి ఏర్పాటు చేసిన ఉచిత మేఘా పశు వైద్య శిబిరం ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ పశువులకు శుభ్రమైన నీరు అందించడం, పచ్చి మేత ఇవ్వడం, వేడి వాతావరణంలో నీడ కల్పించడం, వ్యాధులను నివారించడానికి టీకాలు వేయించడం, మరియు



వ్యాధులు సోకితే వెంటనే ఇతర ఆరోగ్యకరమైన పశువుల నుండి వేరుచేయడం వంటి చర్యలు తీసుకోవాలని సూచించారు. పశు సంరక్షణ అనేది ప్రతి రైతు బాధ్యత అని పశువుల గురించి రైతు కుటుంబాలు పూర్తి అవగాహనతో ఉండి పశువుల ఆరోగ్యాన్ని కాపాడాలని అన్నారు. అనంతరం లయన్స్ క్లబ్ సిద్దిపేట రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త మాట్లాడుతూ నేటి బర్త్ డే బాయ్ డిస్ట్రిక్ట్ సెక్రెటరీ లయన్ డాక్టర్ లింగమూర్తి తన జన్మదిన సందర్భంగా ప్రతి సంవత్సరం నవంబర్ 5వ తేదీన తన ఒక నెల జీతం డబ్బులు హెచ్చించి పశువులకు బల సంవర్ధక మందులు రైతులకు అందించి వాటిని ఎలా ఎప్పుడూ ఉపయోగించాలో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అనంతరం తూప్రాన్ సీనియర్ పశు వైద్య అధికారి డాక్టర్ లక్ష్మీశ్రీ మాట్లాడుతూ పశువులను పెంచడం తోపాటు వాటి సంరక్షణ అనేది చాలా ముఖ్యమైన పాత్ర అని అన్నారు. వ్యాధి లక్షణాలు కనిపిస్తే వెంటనే పశువైద్యుడిని సంప్రదించాలనీ సూచించారు. అనంతరం తూప్రాన్ లయన్స్ క్లబ్ లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు మాట్లాడుతూ పశువులకు ఎల్లప్పుడూ శు భ్రమైన, స్వచ్ఛమైన నీరు అందుబాటులో ఉంచాలన్నారు. నీటి తొట్టెలను క్రమం తప్పకుండా శుభ్రం చేయాలన్నారు. పశు వులకు పచ్చి మేతతో పాటు ఎండు మేత కలిపి అందించాలన్నారు. ప్రతిరోజూ పశువులకు అవసరమైన మొత్తంలో దాణా ఇవ్వాలన్నారు. పశువులకు అవసరమైన వ్యాక్సిన్లు, టీకాలు సకాలంలో వేయించాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ తిరుపతి, ప్రోగ్రామ్ చైర్మన్ లయన్ తాడురి కృష్ణారెడ్డి, రీజియన్ చైర్మన్ లయన్ సంజయ్ గుప్త, రీజినల్ కో ఆర్డినేటర్ శ్రీనివాస్ గుప్త, జోన్ చైర్మన్ లయన్ ఆకుల సుఖేందర్, లీడర్ షిప్ చైర్మన్ లయన్ బుడ్డ భాగ్యరాజు, సీనియర్ జర్నలిస్ట్ లయన్ డాక్టర్ జానకిరామ్ సిఆర్, చేగుంట లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ శంభుని శ్రీనివాస్, సెక్రెటరీ నాగరాజు, లయన్ బ్రహ్మాచారి, లయన్ సంజీవ్, లయన్ రామచంద్రం, లయన్ నాగరాజు, లయన్ రవి, పశు వైద్య సిబ్బంది రాజిరెడ్డి, రవి, చిరంజీవి, రామస్వామి, అశోక్, రమేష్, కృష్ణ, రామకృష్ణ, నిషారొద్దిన్, శ్రీనివాస్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# మొలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ





**షాద్ నగర్ నవంబర్04:**రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఫరూఖ్ నగర్ మండల్ మొగిలిగిద్ద గ్రామం లో మొదట గోదా రంగనాథ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ప్రభుత్వ పాఠశాల లో రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా 25 వేల నోటుబుక్స్ పంపిణీలో భాగంగా మొగిలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు గందె సురేష్ గుప్తా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా నోట్బుక్స్ పంపిణీలో భాగంగా ఈరోజు మొలిగిద్ద ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేయడం సంతోషించేదగ్గ విషయమని పేర్కొన్నారు మరియు మొగిలిగిద్ద గ్రామ పాఠశాల తెలంగాణలోని గుర్తింపు పొందిన పాఠశాల గా ఉందని అన్నారు మొగిలిగిద్ద పాఠశాల హెడ్మాస్టర్ శేఖర్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలకు ఉచిత నోట్ బుక్స్ పంపిణీ చేయడం ఎంతో సంతోషించదగ్గ విషయమని పేర్కొన్నారు .ఈ కార్యక్రమంలో పుస్తక కమిటీ చైర్మన్ మరియు ఫరూఖ్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు ఎల్కుర్తి నారాయణ గుప్తా, ఫరూఖ్ నగర్ మండల ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షులు మెంబర్షిప్ కమిటీ కో చైర్మన్ హన్మారి మురళి గుప్తా,మొగిలిగిద్ద పాఠశాల అభివృద్ధి కమిటీ చైర్మన్ శ్యాంసుందర్ మల్లేష్, షాద్ నగర్ ప్రముఖ వ్యాపారవేత్త పలబట్ల పాండురంగం గుప్తా, సామాజిక కార్యకర్త నీల రవీందర్, షాద్ నగర్ మున్సిపాలిటీ మాజీ కౌన్సిలర్ మాధవి నందకిషోర్, గడ్డం ఆంజనేయులు, రంగారెడ్డి జిల్లా నెంబర్ షిప్ కమిటీ చైర్మన్ మల్లిపెద్ది శ్రీనివాస్, బండారి శంకర్, ఫరూక్ నగర్ మండల మాజీ అధ్యక్షులు ఎల్కుర్తి జగదీశ్వర్, ఉప్పల సత్యం, మరియు ఉపాధ్యాయులు వెంకట హరికృష్ణ, గీతా రాణి, పీ నర్సింలు, ఏ వెంకటరెడ్డి,బి ఎమ్ వి రాజు మొలిగిద్ద వాసి నిరంజన్ మొలిగిద్ద గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్- ఫీజు రియింబర్స్ మెంట్స్ స్కాలర్ షిప్స్ విడుదల చేయాలని డిమాండ్




**నారాయణపేట జిల్లా :** భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులకు వినతి పత్రాలు ఇవ్వాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈ రోజు మక్తల్ పట్టణ కేంద్రంలో స్థానిక మంత్రి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు కెయం .మహేందర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం విద్యార్థులకు ఇవ్వవలసిన పీజురీయంబర్స్ మెంట్స్ మరియు స్కాలర్ షిప్స్ గత ఆరేళ్ల నుండి ప్రభుత్వం చెల్లించడం లేదు. 2023-2024 - విద్యాసంవత్సరం 2100కోట్లు, 2024-20 25 విద్యాసంవత్సరం -2100 కోట్లు 2025 2026 - విద్యాసంవత్సరం 2200 కోట్లు మొత్తం 6,300 కోట్లు కాంగ్రెస్ ప్రభుర్వం ఏర్పాటైన దగ్గర నుండి విద్యార్థులకు ఇవ్వాలసిన ఫీజులు, అలాగే గత ప్రభుత్వం హయంలో 4100 కోట్లు బకాయిలు ఉన్నాయి. మొత్తం 10,500 కోట్లు బకాయిలు ఉన్నాయి. వీటిలో దసరా కంటే ముందు ప్రభుత్వం యాజ నూన్యాలు సమ్మె సందర్భంగా చర్చలు జరిపి దసరాకు - 800 కోట్లు దీపావళి-900 కోట్లు నవంబర్ నెలలో -300 మొత్తం 1200 కోట్లు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. వాటిలో 300కోట్లు - చెల్లించారు. మిగతా బకాయిలు చెల్లించలేదు. ఫలితంగా విద్యార్థులే ఫీజులు చెల్లించుకుంటున్నారు. ప్రభుత్వ కళాశాలలో, హస్టల్స్ ఫీజులను కూడా వారే చెల్లిస్తున్నారు.

ఇంకో ప్రక్క ప్రైవేటు యాజమాన్యాలు కూడా వారి ఇబ్బందులు రీత్యా సమ్మెలోకి వెళ్ళాలి. కావున మీరు ప్రభుత్వంతో చర్చించి భోజు లను విడుదల చేయించేలాగా చర్యలు తీసుకోవాలని మిమ్మల్ని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పవన్ కుమార్ జిల్లా ఉపాధ్యక్షులు మహేష్, చింటూ పాల్గొనడం జరిగింది.

# జూబ్లీహిల్స్ ఉపయెన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్

- **షాద్ నగర్ భారతీయ జనతా పార్టీ నాయకు ముమ్మరంగా ప్రచారం**

**షాద్ నగర్ నవంబర్ 04:**జూబ్లీహిల్స్ ఉపయెన్నికలలో రహ్మత్‌నగర్ డివిజన్ 110 బూత్ పరిధిలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో డోర్ టు డోర్ ప్రచార కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు నూతనంగా 18 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఓటు హక్కు పొందిన యువకుడు చంద్రబాను తో సమావేశమయ్యారు చర్చ సందర్భంగా చంద్రబాను మాట్లాడుతూ నా జీవితంలో తొలి ఓటు భారతీయ జనతా పార్టీకి నరేంద్ర మోదీ నాయకత్వానికి వేయబోతున్నందుకు నాకు ఎంతో గర్వంగా ఉందని తెలిపారు



అలాగే ప్రజలు మాట్లాడుతూ మేము ఇక మోసపూరితమైన కాంగ్రెస్ బిఆర్ఎస్ పార్టీ ఉచ్చులో పడబోము దేశం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న కమలానికే మా ఓటు అని స్పష్టంగా తెలిపారు ఈ సందర్భంగా బీజేపీ నాయకులు యువతలో మోదీ అభివృద్ధి భావజాలం పట్ల ఉన్న విశ్వాసాన్ని చూసి ఆనందం వ్యక్తం చేశారు నాయకులు మాట్లాడుతూ ప్రతి యువకుడు దేశాభివృద్ధి కోసం ఇలాంటి దేశభక్తి భావనతో ముందుకు రావాలని భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో దేశ ప్రగతికి కృషి చేయాలని పిలుపునిచ్చారు

ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షుడు నవీన్ అంబర్‌పేట్ సీనియర్ నాయకులు కోఆర్డినేటర్ రవీందర్ ,షాద్ నగర్ మున్సిపాలిటీ అధ్యక్షుడు మరియు కోఆర్డినేటర్ హరి భూషణ్ పటేల్ ,జి.ఎస్. జంబుల నరసింహులు ,
సెక్రటరీ నందిగామ మనోహర్
అడ్వకేట్ శ్యాంసుందర్ మాణిక్యం పాల్గొన్నారు కమలం వికసిద్దాం దేశం వికసిద్దాం.

## నూతన ఎస్ఐ సన్మానించిన మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్




**మరిపెడ :**మహబూబాద్ జిల్లా మరిపెడ మండల కేంద్రానికి నూతన ఎస్ఐ వీరభద్ర రావు ని మంగళవారం రోజు మరిపెడ మండల పోలీస్ స్టేషన్లో మహబూబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్, మరియు వారితోపాటు కాంగ్రెస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి సాల్వతో పాటు పుష్పగుచ్ఛం ఇచ్చి ఘనంగా సన్మానించారు . మరిపెడ మండలంలో శాంతిభద్రతలు కాపాడేందుకు ఇక్కడ ఉన్న ప్రజలందరూ మీకు అందరూ సహకరిస్తారని వారికి తెలియజేశారు. దానితోపాటు మరిపెడ మండలంలోని ఉన్న యువకులు మత్తు పదార్థాలకు బానిస కాకుండా చెడు వ్యసనాలకు పాటుప డకుండా మీరు తగిన జాగ్రత్తలు తీసుకుని వారిని కౌన్సిలింగ్ ఏదైనా ప్రోగ్రాం పెట్టి వారికి అవగాహన కల్పించే విధంగా యువకుల తరఫున మేము ఎప్పుడు మీకు సపోర్ట్ చేసే విధంగా ఉంటామని యువజన కాంగ్రెస్ మహబూబాద్ జిల్లా ఉపాధ్యక్షులు జరుపుల విజయ్ నాయక్ తెలియజేశారు. దానికి ఎస్ఐ సానుకూలంగా స్పందించి మీకు పూర్తి సహాయ సహకారాలు ఉంటుందని వారు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కృష్ణ నాయక్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఏడు క్వింటాళ్ల నిబంధన ఎత్తివేయాలి




**ఉట్కూర్ మండలం / :**భారత పత్తి సంస్థ (సీసీఐ) ఎకరాకు ఏడు క్వింటాళ్ల పత్తి మాత్రమే కొంటాం అనే నిబంధన ఎత్తివేసి గతంలో మాదిరిగా ఎకరాకు 12 క్వింటాళ్ల పత్తి కొనాలని సామాజిక కార్యకర్త హెచ్.నర్సింహ సీసీఐ అధికారులకు డిమాండ్ చేశారు. రాష్ట్ర,కేంద్ర ప్రభుత్వాలు కూడా రైతులకు ఇబ్బందులు కలుగకుండా సీసీఐ అధికారులకు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ సంవత్సరం పత్తి కొనుగోలు కేంద్రాలలో సీసీఐ వారు తేమ,నాణ్యత మరియు ఏడు క్వింటాళ్ల పరిమితి అని కొత్త ,కొత్త నిబంధనలు పెట్టి రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాల కారణంగా పత్తి దిగుబడి ఎకరాకు 3,4 క్వింటాళ్ల వస్తుంది కావున ఈ నిబంధన పెట్టారా అని ప్రశ్నించారు.దిగుబడి తగ్గింది వాస్తవే కాబట్టి ప్రభుత్వాలు రైతులకు నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో వాతావరణం సరిగ్గా అనుకూలిస్తే ఎకరాకు 12 నుండి 15 క్వింటాళ్ల పత్తి పండుతుంది అని తెలిపారు.కావున పాత నిబంధనలు పాటించి సీసీఐ అధికారులు పత్తి కొనే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని కోరారు.

## ఈ నెల 6 న మందకృష్ణ మాదిగ జడ్చర్ల కు రాక

**మిడ్జిల్ మండలం / నవంబర్ 4 :**ఈనెల 6న ఉదయం 11:00 గంటలకు జడ్చర్ల చంద్ర గార్డెన్ లో ఉమ్మడి జిల్లా ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశాము జరగనుంది. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధులుగా పద్మశ్రీ మందకృష్ణ మాదిగ విచ్చేయ నున్నారు. భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తి జస్టిస్ బి.ఆర్ గవాయి మీద జరిగిన దాడిని ఖండిస్తూ ఈ నెల17 న చలో ఢిల్లీ కార్యక్రమం విజయవంతం కోసమై మిడ్జిల్ మండలంలోని అన్ని గ్రామాల ఎమ్మార్పీఎస్ నాయకులు, సామజిక ధ్రక్పధం కలిగిన ప్రతి ఒక్కరు పాల్గొనాల్సిందిగా టైగర్ జంగయ్య మాదిగ. ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ఉమ్మడి జిల్లా ఇంచార్జి పడిగళ్ళ సురేష్ మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు గణేష్ మాదిగ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.



## యాదవ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పెదగాని రమేష్ గౌడ్




**నెల్లికుదురు :**మహబూబాబాద్ జిల్లా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఎదళ్ళ యాదవ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు పెదగాని రమేష్ గౌడ్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పేద బీద ప్రజల సంక్షేమ పథకాల కొరకు ప్రతి ఒక్కరికి అర్హులకు కాంగ్రెస్ పార్టీ చేపట్టే సంక్షేమ పథకాలను అందిస్తామని అన్నారు.నేను సహకరిస్తాననినిత్యం ప్రజల్లో తిరుగుతూ ప్రజా సేవకై అంకితమై నెల్లికుదురు మండల ప్రజల సమస్యలు ఎల్లవేళలా తోడుంటానని నిత్యం ప్రజల కోసం పనిచేస్తున్నారు.ఈ సందర్భంగా శుభాకాంక్షలు.తెలియజేస్తూన .కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దగాని రమేష్ గౌడ్

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# పెరిగిన మహిళా క్రికెటర్ల బ్రాండ్ విలువ



కప్ ఫైనల్‌లో భారత మహిళల క్రికెట్ జట్టు చరిత్ర సృష్టించింది. 52 పరుగుల తేడాతో దక్షిణాఫ్రికాను మట్టికరిపించి తొలిసారిగా విశ్వవిజేతగా నిలిచింది. పురుష క్రికెటర్ల మాదిరిగానే తమ ప్రభావాన్ని చూపి వన్డే ప్రపంచకప్‌ను తమ సొంతం చేసుకుంది భారత మహిళా జట్టు. తమ సత్తా ఏంటో ప్రపంచానికి చాటి చెప్పింది. ఈ విజయంతో మహిళా క్రికెటర్లపై దేశవ్యాప్తంగా ప్రశంసల వర్షం కురుసింది. వరల్డ్‌కప్ విజయంతో టీమ్‌ఇండియా మహిళా క్రికెటర్లకు గౌరవం, గుర్తింపు మాత్రమే కాకుండా, వాణిజ్య విలువ కూడా ఆకాశాన్నంటింది. ఇప్పుడు వీరిని బ్రాండ్ ప్రపంచం కొత్త స్టార్‌లుగా చూస్తోంది. మొత్తంగా చూస్తే ఈ ప్రపంచ కప్ విజయం భారత మహిళా క్రీడాకారిణులకు ఒక కొత్త శకానికి నాంది పలికింది. మహిళా వరల్డ్‌కప్ ఫైనల్ ముగిసిన 24 గంటల వ్యవధిలోనే హర్మన్‌ప్రీత్, స్మృతి మంధాన, షెఫాలీ వర్మ, జెమీమా రోడ్రిగ్స్, దీప్తి శర్మ వంటి ఆటగాళ్ల బ్రాండ్ విలువలు 25 నుంచి 100 శాతం వరకూ పెరిగినట్లు సమాచారం. అదే సమయంలో వీరి సోషల్ మీడియా ఫాలోవర్లు కూడా విపరీతంగా పెరిగారు. సెమీఫైనల్‌లో ఆస్ట్రేలియాపై అద్భుత ప్రదర్శనతో 127 పరుగులు (134 బంతుల్లో, 14 ఫోర్లతో) చేసి నాటౌట్‌గా నిలిచిన జెమీమా రోడ్రిగ్స్ ప్రస్తుతం అత్యంత డిమాండ్‌లో ఉన్న మహిళా స్టార్ క్రికెటర్‌గా ముందంజలో ఉంది. సెమీ ఫైనల్ ముగిసిన తర్వాత ఆమెకు బ్రాండ్‌ల నుంచి విపరీతమైన ఆసక్తి కనిపించింది. ఆమె బ్రాండ్ విలువ 100 శాతం పెరిగినట్లు మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పుడు ఆమె ఒక్కో బ్రాండ్‌కు రూ.75 లక్షల నుంచి రూ.1.5 కోట్ల వరకు ఛార్జ్ చేస్తోందట. జెమీమా ఇప్పటికే రెడ్‌బుల్, బోట్, సర్ఫ్‌ఎక్స్‌ఎల్ వంటి ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా వ్యవహరిస్తోంది. దేశంలో అత్యధిక పారితోషికం పొందుతున్న మహిళా క్రికెటర్‌గా స్మృతి మంధాన కొనసాగుతోంది. ప్రస్తుతం ఆమె రక్సోనా, నైక్, హ్యుందాయ్, హెర్బాలైఫ్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, గల్ఫ్ ఆయిల్, పీఎన్‌బీ మెట్‌లైఫ్ ఇన్సూరెన్స్ వంటి 16 ప్రముఖ బ్రాండ్‌లకు అంబాసడర్‌గా ఉంది. ఒక్కో బ్రాండ్ ఎండార్స్‌మెంట్ ద్వారా రూ.1.5 నుంచి రూ.2 కోట్ల వరకు సంపాదిస్తున్నట్లు తెలిసింది. మొదటి సారిగా ఐసీసీ ప్రపంచ కప్‌ను గెలుచుకున్న తర్వాత మైదానంలో భావోద్వేగపూరితమైన దృశ్యం ఆవిష్కృతమైంది. గెలుపు అనంతరం భారత మహిళా జట్టు కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కోచ్ అమోల్ మజుందార్ పాదాలను తాకి నమస్కరించింది. దీంతో భారత గురు- శిష్య సంప్రదాయానికి నిలువెత్తు నిదర్శనంగా ఈ చర్య నిలిచింది. మజుందార్ వెంటనే ఆమెను ఆప్యాయంగా పైకిలేపారు. కాగా ఈ విజయం కోచ్, కెప్టెన్ ఇద్దరి కళ్లలో ఆనంద బాష్పాలను నిపింది.

# త్వరలో పెళ్లి బంధంలోకి స్మృతి అడుగు



ప్రపంచ ఛాంపియన్ స్మృతి మంధాన త్వరలో వివాహం చేసుకోబోతున్నారు. స్మృతి తన ప్రియుడు పలాష్ ముచ్చల్ తో పెళ్లి చేసుకోనున్నారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ దాదాపు 6 సంవత్సరాలుగా ఒకరితో ఒకరు ఉన్నారు. భారతదేశం ప్రపంచ కప్ గెలిచిన తర్వాత కూడా పలాష్, స్మృతితో కనిపించారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ వరల్డ్ కప్ ట్రోఫీతో ఫోటో దిగారు. ఈ జంట భారతదేశం సాధించిన విజయాన్ని కలిసి సెలబ్రేట్ చేసుకున్నారు. పలాష్ తన చేతిపై స్మృతి మంధానా పేరుతో టాటూ కూడా వేయించుకున్నారు. పలాష్ తన సోషల్ మీడియాలో దీని ఫోటోను కూడా షేర్ చేశాడు. పలాష్ ముచ్చల్ సంగీత దర్శకుడు. పలాష్ సోదరి, గాయని పలక్ ముచ్చల్‌తో కూడా స్మృతి మంధానకు మంచి సంబంధం ఉంది. పలక్ ముచ్చల్ స్మృతి పుట్టినరోజున కలిసిన ఫోటో కూడా షేర్ చేసింది. పలాష్ 'తూ హి హై ఆషికీ', 'పార్టీ తో బనతీ హై' వంటి హిట్ పాటలపై వర్క్ చేశారు. స్మృతి మంధాన, పలాష్ ముచ్చల్ లవ్ స్టోరీ 2019లో ప్రారంభమైంది. పలాష్ తన సోదరి పలక్ ముచ్చల్ ముందు స్మృతికి ప్రపోజ్ చేశాడు, ఆమె కోసం చాలా అందమైన పాట కూడా పాడాడు. పలాష్ ముచ్చల్ స్మృతి మంధానతో తన సంబంధం గురించి జూలై 2024లో వెల్లడించాడు, అప్పుడు వారి సంబంధానికి ఐదు సంవత్సరాలు పూర్తయ్యాయి. పలాష్ ఇటీవల మాట్లాడుతూ స్మృతి మంధానా త్వరలో ఇండోర్ కోడలు కాబోతోందని కూడా చెప్పాడు. ఆనంద బజార్ పత్రిక ప్రకారం, ఈ జంట వివాహం నవంబర్ 20, 2025 న జరగవచ్చు. వీరి వివాహం స్మృతి స్వస్థలమైన సాంగ్లీలో జరగవచ్చు.

# బిగ్ బాష్ లీగ్ నుంచి తప్పుకున్న అశ్విన్



ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత.. ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్‌లో ఆడటానికి సిద్ధమైన భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్‌కు ఊహించని ఎదురుదెబ్బ తగిలింది. బీబీఎల్ తదుపరి సీజన్‌లో సిడ్నీ థండర్ తరఫున ఆడడం దాదాపు ఖాయమైనప్పటికీ, గాయం కారణంగా ఆయన ఈ లీగ్ నుంచి తప్పుకున్నట్లు ప్రకటించారు. అశ్విన్ గనుక ఆడి ఉంటే, బీబీఎల్లో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా చరిత్ర సృష్టించి ఉండేవారు. అశ్విన్‌కు అయిన గాయం ఏమిటి ఎప్పుడు తిరిగి వచ్చే అవకాశం ఉంది వంటి వివరాలు ఈ వార్తలో చూద్దాం. భారత స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ క్రికెట్ మైదానంలోకి తిరిగి రావడానికి మరింత వేచి చూడాల్సి వస్తుంది. మోకాలి గాయం కారణంగా ఆయన ఆస్ట్రేలియాలో జరగబోయే బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ నుంచి తప్పుకున్నారు. అశ్విన్ బీబీఎల్ లో సిడ్నీ థండర్ జట్టు తరఫున పూర్తి సీజన్ ఆడటానికి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఒకవేళ అశ్విన్ ఆడి ఉంటే బీబీఎల్ చరిత్రలో ఆడిన మొట్టమొదటి భారత పురుష క్రికెటర్‌గా నిలిచి ఉండేవారు. కానీ గాయం కారణంగా ఈ చారిత్రక అవకాశం ప్రస్తుతానికి మిస్ అయింది. అశ్విన్ త్వరగా కోలుకుంటే, సీజన్ మధ్యలో సిడ్నీ థండర్ జట్టు అతన్ని తిరిగి ఆడటానికి ఆహ్వానించే అవకాశం ఉంది. అశ్విన్ స్వయంగా సోషల్ మీడియాలో ఒక ప్రకటన విడుదల చేసి, తన గాయం, బీబీఎల్ నుంచి వైదొలగడం వెనుక కారణాలను తెలియజేశారు. "బీబీఎల్ తదుపరి సీజన్‌కు చెన్నైలో సిద్ధమవుతున్న సమయంలో నాకు మోకాలిలో గాయం అయింది. పరీక్షల తర్వాత, నేను బీబీఎల్ 15లో ఆడలేనని తెలిసింది" అని అశ్విన్ తన ప్రకటనలో తెలిపారు. ఆస్ట్రేలియన్ అభిమానుల ముందు ఆడటానికి తాను ఎంతగానో ఉత్సాహంగా ఉన్నానని, కానీ ఈ నిర్ణయం తీసుకోవడం తనకు బాధ కలిగించిందని ఆయన వ్యక్తం చేశారు. సిడ్నీ థండర్ ఆటగాళ్లు, సిబ్బంది తనకు పూర్తి మద్దతు ఇచ్చారని అశ్విన్ తెలిపారు. మైదానంలో లేకపోయినా, తాను థండర్ మహిళా, పురుషుల జట్లను ఉత్సాహపరుస్తూ ఉంటానని చెప్పారు. రవిచంద్రన్ అశ్విన్ అదే సంవత్సరంలో ఇండియన్ ప్రీమియర్ లీగ్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత బీబీఎల్ లో ఆడాలని నిర్ణయించుకున్నారు. అశ్విన్ ఈ సంవత్సరం ఐపీఎల్ నుంచి రిటైర్మెంట్ తీసుకున్నాడు. ఆ తరువాత అంతర్జాతీయ లీగ్‌లలో ఆడటానికి మొగ్గు చూపాడు. బిగ్ బాష్ లీగ్ 15వ సీజన్ డిసెంబర్ 14 నుంచి జనవరి 25 వరకు జరగనుంది. సిడ్నీ థండర్ జట్టు తమ మొదటి మ్యాచ్‌ను డిసెంబర్ 16న హెూబర్ట్ హరికేన్స్‌తో ఆడాల్సి ఉంది. ఈ మధ్యలో అశ్విన్‌కు ఐఎల్టీ20 లీగ్‌లో ఏ జట్టు కూడా కొనుగోలు చేయకపోవడం గమనార్హం.


# జైస్వాల్ మెరుపు సెంచరీ

**• పలు రికార్డులు నమోదు**



భారత యువ క్రికెట్ సంచలనం యశస్వి జైస్వాల్ తన అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తూ మరో సెంచరీ సాధించాడు. ప్రస్తుతం రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై తరఫున ఆడుతున్న జైస్వాల్, రెండో ఇన్నింగ్స్‌లో మెరుపు సెంచరీతో జట్టును కష్టాల నుంచి గట్టెక్కించాడు. ఈ సెంచరీతో అతను తన అద్భుతమైన టచ్‌ను ప్రదర్శించడమే కాక, గత 45 ఏళ్లలో టెస్ట్ క్రికెట్‌లో అత్యుత్తమ సగటు కలిగిన ఓపెనర్లలో నెంబర్ 1 స్థానంలో ఎందుకు ఉన్నాడో మరోసారి నిరూపించాడు. రాజస్థాన్‌తో జరుగుతున్న రంజీ ట్రోఫీ మ్యాచ్‌లో ముంబై జట్టు తరఫున ఆడుతున్న యశస్వి జైస్వాల్ అద్భుతమైన బ్యాటింగ్ ప్రదర్శన చేశాడు. జైస్వాల్ కేవలం 120 బంతుల్లోనే 11 బౌండరీల సహాయంతో ఈ సెంచరీని పూర్తి చేశాడు. ఈ సెంచరీతో రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్‌లో తీసుకున్న భారీ ఆధిక్యం (300o రన్స్) ఒత్తిడి నుంచి ముంబై జట్టును గట్టెక్కించాడు. ఇది అతని ఫస్ట్ క్లాస్ క్రికెట్ కెరీర్‌లో 17వ సెంచరీ కావడం విశేషం. అంతేకాక, రెడ్ బాల్ క్రికెట్ ఆడిన గత నాలుగు ఇన్నింగ్స్‌లలో అతను రెండు సెంచరీలు, మూడు యాభైకి పైగా స్కోర్‌లు చేశాడు. ఈ సెంచరీతో యశస్వి జైస్వాల్ కేవలం దేశీయ క్రికెట్‌లో మాత్రమే కాక, అంతర్జాతీయ స్థాయిలో కూడా తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకున్నాడు. అంతర్జాతీయ క్రికెట్‌లో కనీసం 2,000 టెస్ట్ పరుగులు చేసిన ఓపెనర్లలో, జైస్వాల్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పాడు. అతను 1980 నుంచి ఇప్పటివరకు ఉన్న ఓపెనర్లలో అత్యుత్తమ సగటు కలిగిన బ్యాటర్‌గా నిలిచాడు. యశస్వి జైస్వాల్ సగటు 52.60గా ఉంది. ఈ విషయంలో అతను ఆస్ట్రేలియా దిగ్గజం మాథ్యూ హేడెన్‌ను వెనక్కి నెట్టాడు, హేడెన్ సగటు 50.73 గా ఉంది. ఈ గణాంకాలు టెస్ట్ క్రికెట్‌లో అతని అద్భుతమైన స్థిరత్వాన్ని తెలియజేస్తాయి. రాజస్థాన్ మొదటి ఇన్నింగ్స్ భారీ ఆధిక్యం కారణంగా, ముంబై జట్టు రెండో ఇన్నింగ్స్‌లో కష్టాల్లో ఉండే అవకాశం ఉంది. ఈ సమయంలో జైస్వాల్ ఇన్నింగ్స్ జట్టుకు చాలా అవసరం. యశస్వి జైస్వాల్, ముషీర్ ఖాన్ జోడి మొదటి వికెట్‌కు ఏకంగా 149 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, ముంబైకి పటిష్టమైన పునాదిని వేశారు. ముషీర్ ఖాన్ 63 పరుగులు చేసి ఔటైనా, జైస్వాల్ క్రీజులో నిలకడగా ఉండి తన సెంచరీ పూర్తి చేశాడు. అతని ఈ అసాధారణ ఇన్నింగ్స్ ముంబైని సురక్షితమైన స్థితికి తీసుకురావడంలో కీలక పాత్ర పోషించింది.

# ఐసీసీ మీటింగ్‌కు మొహ్సిన్ నఖ్వీ డుమ్మా



భారతదేశం ఆసియా కప్ 2025 విజేతగా నిలిచి నెల రోజులు దాటినా.. ఇప్పటివరకు టీమిండియాకు కప్ దక్కలేదు. ఈ విషయంలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ ఛైర్మన్, ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ తీరు వివాదాస్పదంగా మారింది. భారత్ తరఫున బీసీసీఐ కప్ ఇవ్వాలని పదేపదే లేఖ రాసినా నఖ్వీ పట్టించుకోవట్లేదు. ఈ సమస్య ఇప్పుడు దుబాయ్‌లో జరుగుతున్న ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు మీటింగ్‌లో చర్చకు రానుంది. అయితే, ఈ మీటింగ్‌కు నఖ్వీ గైర్హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. బీసీసీఐ హెచ్చరికకు భయపడే ఆయన సమావేశాన్ని తప్పించుకుంటున్నారా అనే చర్చ జరుగుతోంది. ప్రస్తుతం దుబాయ్‌లో ఐసీసీ ఎగ్జిక్యూటివ్ బోర్డు సమావేశాలు జరుగుతున్నాయి. ఈ కీలక సమావేశాలకు ఆసియా క్రికెట్ కౌన్సిల్ ఛైర్మన్ అయిన మొహ్సిన్ నఖ్వీ హాజరు కావడం కష్టమని తెలుస్తోంది. దేశీయ రాజకీయ సమస్యల కారణంగానే నఖ్వీ దుబాయ్‌కు రాలేకపోతున్నారని పాకిస్తాన్ క్రికెట్ బోర్డ్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, ఈ సమావేశంలో బీసీసీఐ ఆసియా కప్ ట్రోఫీ అప్పగించడంలో ఆలస్యంపై అంశాన్ని లేవనెత్తే అవకాశం ఉంది. దీని వలన నఖ్వీపై ఒత్తిడి పెరగవచ్చని భావిస్తున్నారు. నఖ్వీ స్థానంలో బోర్డు చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ సుమైర్ సయ్యద్ ముఖ్య కార్యనిర్వహణ అధికారుల సమావేశంలో పాల్గొంటారు. నవంబర్ 7న జరగబోయే కీలక బోర్డు మీటింగ్‌లో కూడా సయ్యద్ పాకిస్తాన్ తరఫున ప్రాతినిధ్యం వహించే అవకాశం ఉంది. నఖ్వీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పాల్గొనే ఛాన్స్ కూడా ఉంది. సెప్టెంబర్ చివరి వారంలో ఆసియా కప్ 2025 ఫైనల్ మ్యాచ్ జరిగింది, కానీ కప్ మాత్రం ఇంకా విజేతలైన టీమిండియాకు అందలేదు. ఆసియా కప్ ఫైనల్ ముగిసిన నెల రోజులు దాటినా, ట్రోఫీ ఇప్పటికీ దుబాయ్‌లోని ఏసీసీ ప్రధాన కార్యాలయంలో లాక్ చేసి ఉంది. ట్రోఫీని వెంటనే ముంబైకి పంపించాలని బీసీసీఐ, ఏసీసీకి లేఖ రాసింది. అయితే, నఖ్వీ మాత్రం బీసీసీఐ ప్రతినిధికి లేదా భారత జట్టు సభ్యుడికి తానే స్వయంగా కప్ ఇవ్వాలని పట్టుబడుతున్నారు. అందుకే కప్ అప్పగించడంలో ఆలస్యం జరుగుతోంది. ఫైనల్ మ్యాచ్ అనంతరం భారత ఆటగాళ్లు నఖ్వీ చేతుల మీదుగా ట్రోఫీని స్వీకరించడానికి నిరాకరించడం ఈ వివాదానికి మూల కారణం. నఖ్వీ భారత్ వ్యతిరేక ప్రకటనలు చేశారనే కారణంతో టీమిండియా ఆటగాళ్లు ఫైనల్ తర్వాత ఆయన చేతుల మీదుగా కప్ అందుకోవడానికి నిరాకరించినట్లు తెలుస్తోంది.

# శ్రీచరణి వల్లే భారత్ గెలిచింది

**• శ్రీచరణిపై అశ్విన్ ప్రశంసల జల్లు**



భారత మహిళా స్పిన్నర్, తెలుగు తేజం నల్లపురెడ్డి శ్రీచరణిపై మాజీ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ప్రశంసల జల్లు కురిపించాడు. శ్రీ చరణి అద్భుత ప్రదర్శనతోనే టీమిండియా విజేతగా నిలిచిందని కొనియాడాడు. మహిళల వన్డే ప్రపంచకప్ 2025లో టీమిండియా విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఆదివారం సౌతాఫ్రికాతో జరిగిన ఫైనల్లో 52 పరుగుల తేడాతో విజయం సాధించి తొలి ప్రపంచకప్‌ను ముద్దాడింది. ఈ టోర్నీలో ఆంధ్ర ప్రదేశ్, కడప జిల్లాకు చెందిన 21 ఏళ్ల శ్రీ చరణి 9 మ్యాచ్‌ల్లో 4.96 ఎకానమీతో 14 వికెట్లు పడగొట్టింది. 9 మ్యాచ్‌ల్లో ఒక్క మ్యాచ్ మినహా.. ప్రతీ మ్యాచ్‌లో వికెట్ తీసింది. ఫైనల్‌తో సహా సెమీఫైనల్లో శ్రీ చరణి కట్టడిగా బౌలింగ్ చేసింది. ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రపంచకప్ ఆడిన తొలి క్రికెటర్ గుర్తింపు పొందిన శ్రీచరణి.. పటిష్టమైన ఆస్ట్రేలియాపై లీగ్ మ్యాచ్‌తో పాటు సెమీఫైనల్లో అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఈ రెండు మ్యాచ్‌ల్లో ఆసీస్‌పై ఆమె 5 వికెట్లు పడగొట్టింది. సెమీఫైనల్ ఓటమి తర్వాత ఆసీస్ కెప్టెన్ అలీసా హీలీ.. భారత జట్టులో శ్రీ చరణి ప్రమాదకరమైన బౌలర్ అని పేర్కొంది. అంటేనే ఆమె ప్రభావం ఏలా ఉందో అర్థం చేసుకోవచ్చు. తాజాగా ఈ విజయంపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన అశ్విన్.. శ్రీ చరణిని ప్రత్యేకంగా కొనియాడాడు. భవిష్యత్తులో ఆమె సూపర్ స్టార్ అవుతుందని జోస్యం చెప్పాడు. ఆమె బౌలింగ్ టెక్నిక్ అద్భుతంగా ఉందని కొనియాడాడు. మహిళల క్రికెట్‌లో గొప్ప స్పిన్నర్లు అయిన సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెలతో శ్రీచరణిని పోల్చాడు. 'శ్రీ చరణి బంతి తిప్పే విధానం, వేగం అద్భుతం. ఆమె బౌలింగ్ టెక్నిక్ సోఫీ ఎక్లెస్టోన్, జెస్ జోనాసెన్, సోఫీ మోలినెక్స్ వంటి టాప్ స్పిన్నర్ల తరహాలోనే ఉంది. ఆమె వెయిట్ ట్రాన్స్‌ఫర్ అమోఘం. బౌలింగ్ చేసే సమయంలో ఆమె శక్తి ఏం వృథా కావడం లేదు. భవిష్యత్తు శ్రీచరణి తప్పకుండా సూపర్ స్టార్ బౌలర్ అవుతుంది.'అని అశ్విన్ చెప్పుకొచ్చాడు. భారత్ సాధించిన అన్ని ప్రపంచకప్‌ల కంటే ఈ విజయం ఎంతో గొప్పదని కొనియాడాడు. ముఖ్యంగా ప్రపంచకప్ టైటిల్‌ను మాజీ క్రికెటర్లు అయిన మిథాలీ రాజ్, జులాన్ గోస్వామికి అందించడాన్ని అశ్విన్ ప్రత్యేకంగా అభినందించాడు. 'భారత మహిళల జట్టు ప్రపంచకప్‌ను తీసుకెళ్లి మిథాలీ రాజ్ చేతిలో పెట్టింది. ఈ విషయంలో నేను హర్మన్ సేనను అభినందిస్తున్నా.

TO-DAY TELANGANA Telugu News Paper
టుడే తెలంగాణ
తెలుగు దినపత్రిక నిజం మా నైజం

# థ్రిల్లర్ మూవీలో మీనాక్షి

ప్రముఖ నటి మీనాక్షి చౌదరి కొత్త పాత్రకు సంబంధించిన పోస్టర్ విడుదలైంది. నాగచైతన్య హీరోగా 'విరూపాక్ష' దర్శకుడు కార్తీక్ దండు ఓ సినిమా తెరకెక్కిస్తున్న సంగతి తెలిసిందే. ఇందులో మీనాక్షి చౌదరి హీరోయిన్. సోమవారమే ఈ సినిమాలో ఆమె పాత్రకు సంబంధించిన ఫస్ట్ లుక్ ను విడుదల చేస్తామని నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్ తెలిపారు. అయితే చేవెళ్ళ బసు దుర్ఘటనతో దానిని ఈ రోజుకు వాయిదా వేశారు. ఆ ప్రకారంగా మీనాక్షి చౌదరి ఫస్ట్ లుక్ పోస్టర్స్ ను మేకర్స్ రిలీజ్ చేశారు. ఇంకా పేరు పెట్టని ఈ మిథికల్ థ్రిల్లర్ మూవీలో దక్ష అనే ఆర్కియాలజీ సైంటిస్ట్ పాత్రను మీనాక్షి చౌదరి చేస్తోంది. తాజా విడుదలైన పోస్టర్ చూస్తుంటే... ఈ పాత్ర సినిమాలో చాలా కీలకమైందనేది అర్థమౌతోంది. దర్శకుడు సుకుమార్ సైతం నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమాతో 'లాపతా లేడీస్' ఫేమ్ స్పర్శ్ శ్రీవాస్తవ టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నాడు. ప్రముఖ కన్నడ సంగీత దర్శకుడు అజనీశ్ బి. లోకనాథ్ దీనికి సంగీతం అందిస్తున్నాడు.



# పెద్దిలో మొహిత్ చౌహాన్ పాట



రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు సాన దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' సినిమా ప్రమోషన్స్ షురూ అయ్యాయి. సినిమాకు సంబంధించి ఏదో ఒక అప్‌డేట్ ఇస్తూ సినిమాపై అంచనాలు పెంచుతున్నారు. తాజాగా కథానాయికగా నటిస్తున్న జాన్వీ కపూర్ క్యారెక్టర్ రివీల్ చేస్తూ పోస్టర్ రిలీజ్ చేశారు. అలాగే ఫస్ట్ సింగిల్ టైటిల్ కూడా తెలిపారు. ఈ పాట 'చికిరి' అనే లైన్‌తో ఉంటుందని తెలిసింది. ఈ విషయాన్ని స్వయంగా ఎ.ఆర్.రెహమాన్ వెల్లడించారు. దర్శకుడు, సింగర్ మోహిత్ చౌహాన్‌తో కలిసి కీ బోర్డ్ ముందుకు కూర్చున్న ఫొటోను రామ్‌చరణ్ షేర్ చేసి ఏం వండుతున్నారు గయ్స్' అని ట్వీట్ చేశారు. దానికి 'చికిరి చికిరి.. చరణ్‌గారు' అంటూ సంగీత దర్శకుడు ఏ.ఆర్.రెహమాన్ రిప్లై ఇచ్చారు. దర్శకుడు కూడా అదే సమాధానమిచ్చారు. ప్రస్తుతం ఎక్స్‌లో వీరి సంభాషణ నెట్టింట వైరల్ మారింది. పాట కోసం ఎంతగానో ఎదురుచూస్తున్నట్లు అభిమానులు పోస్టులు పెడుతున్నారు. అయితే ఈ పాట ప్రమోషనల్ వీడియోలో రెహమాన్ కూడా కనిపించబోతున్నారు. చికిరి పాటకి సింగర్ గా మోహిత్ చౌహాన్‌ను ఎంపిక చేశారాయన. హిందీలో ఆయన ఎన్నో హిట్ చిత్రాలకు పాటలు పాడారు. అక్కడ ఆయన ఎంతో పాపులర్. 'రాక్ స్టార్' సినిమాలో మొత్తం 15 పాట ఉంటే అందులో తొమ్మిది పాటలిన మోహిత్ ఛౌహాన్‌తోనే పాడించారు రెహమాన్. దాంతో ఆయన పేరు పాపురల్ అయింది. మోహిత్ తెలుగు సంగీత దర్శకులతో ఎక్కువ పని చేయలేదు కానీ తమిళ సినిమా పాటల్ని తెలుగులో పాడారు. ఆయన వాయిస్ కాస్త డిఫరెంట్‌గా ఉంటుంది. దర్శకుడు నాగ్ అశ్విన్‌కు ఆయనపై ప్రత్యేక అభిమానంతో 'ఎవడే సుబ్రహ్మణ్యం' సినిమాలో 'ఇదేరా' అంటూ సాగే పాటను పాడించారు. తర్వాత డైరెక్ట్ తెలుగు సినిమా పాడిన సందర్భం లేదు. ఇప్పుడు 'పెద్ది' సినిమాతో

# పిఠాపురంలో..అలా మొదలయ్యింది



తొలి చిత్రం 'ప్రేయసి రావే'తోనే దర్శకునిగా తన సత్తా చాటుకున్నారు మహేష్ చంద్ర అయోధ్య రామయ్య, చెప్పాలని వుంది, జోరుగా హుషారుగా, ఒక్కడే, హనుమంతు, ఆలస్యం అమృతం, రెడ్ అలర్ట్ సినిమాలతో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. తాజాగా ఆయన రూపొందించిన చిత్రం 'పిఠాపురంలో'. 'అలా మొదలైంది' అనేది ఉపశీర్షిక. రాజేంద్రప్రసాద్, పృధ్వీరాజ్, కేదార్ శంకర్, మణిచందన, జయవాహిని, అన్నపూర్ణమ్మ తదితరులు ముఖ్య తారాగణంగా ఈ చిత్రం రూపొందింది. మహేష్ చంద్ర ప్రొడక్షన్స్ బ్యానర్‌పై దుండిగల్ల బాలకృష్ణ, ఆకుల సురేష్ పటేల్, ఎఫ్‌ఎం మురళి నిర్మిస్తున్నారు. షూటింగ్ పార్ట్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపుకుంటోంది. సందర్భంగా దర్శకుడు మహేష్‌చంద్ర మాట్లాడుతూ 'కుటుంబ భావోద్వేగాలు కలగలిసిన ప్రేమకథ ఇది. ఇందులో మూడు జంటల ప్రేమకథలు చూడొచ్చు. ముగ్గురు తండ్రుల పెంపకాల్లోని లోటుపాట్లనీ చూడొచ్చు. ప్రేక్షకులు ఏదో ఒకరకంగా ఈ కథతో కనెక్ట్ అవుతారు. ఈమధ్య కాలంలో 'పిఠాపురం' అనేది ఎంతలా మారుమోగిందో అందరికీ తెలిసిందే. ఆ పిఠాపురం నేపథ్యంలోనే సినిమా అంతా సాగుతుంది. పిఠాపురం పరిసర ప్రాంతాల్లో 28 రోజులు, హైదరాబాద్‌లో 15 రోజులు, గోవాలో 6 రోజులు చిత్రీకరణ జరిపాం. ఇందులో మొత్తం మూడు పాటలు ఉంటాయి. గోవాలో ఒక పాటను, హైదరాబాద్‌లో సెట్‌వేసి ఇంకో పాటను, సూరంపాలెంలోని ఆదిత్య కాలేజ్‌లో మరో పాటను చిత్రీకరించాం. దర్శకునిగా నాకు జీవితాన్ని ప్రసాదించిన రామానాయుడు గారి స్ఫూర్తితో కథను నమ్మి, ఎక్కడా వేస్టేజ్ లేకుండా ఈ సినిమా తీశాం. త్వరలోనే రిలీజ్ డేట్ ప్రకటిస్తాం' అని తెలిపారు.

# రాజాసాబ్ సంక్రాంతికి పక్కా


పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తున్న తాజా చిత్రాల్లో ది రాజాసాబ్ సంక్రాతికి పక్కా అని నిర్మాత తేల్చి చెప్పారు.. మారుతీ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని పీపుల్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్ పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నాడు. ఈ చిత్రంలో మాళవిక మోహన్, నిధి అగర్వాల్, రిద్ధి హీరోయిన్స్ గా నటిస్తున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుంచి రిలీజైన పోస్టర్స్, టీజర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఎప్పుడెప్పుడు ఈ సినిమా ప్రేక్షకుల ముందుకు రానుందా అని అభిమానులు వెయ్యి కళ్ళతో ఎదురుచూస్తున్నారు. ఇక ప్రభాస్ సినిమా అంటే వాయిదా లేకుండా రిలీజ్ ఉండదు అని చెప్పడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. ది రాజాసాబ్ కూడా అదే తరహాలో వరుస వాయిదాలు పడుతూ వస్తుంది. డిసెంబర్ 5 న అనుకున్న సినిమా మరోసారి వాయిదా పడి సంక్రాంతి బరిలో దిగింది. జనవరి 9 న ది రాజాసాబ్ రిలీజ్ కు సిద్ధమవుతుంది. ఇక గతకొన్నిరోజులుగా సంక్రాంతి నుంచి కూడా రాజాసాబ్ తప్పకుందని వార్తలు వస్తున్నాయి. తాజాగా రాజాసాబ్ వాయిదా రూమర్స్ ను నిర్మాత టీజీ విశ్వప్రసాద్ ఖండించాడు. కచ్చితంగా రాజుగారు సంక్రాంతికి వస్తున్నారని తెలిపారు. ప్రమోషన్స్ కూడా మొదలుపెట్టనున్నట్లు.. డిసెంబర్ లో అమెరికాలో ప్రీ రిలీజ్ ఈవెంట్ చేయనున్నట్లు చెప్పకొచ్చారు. ఇలాంటి పుకార్లను నమ్మకుండా ఉండాలని అభిమానులను కోరాడు. ప్రసుతం ఈ పోస్ట్ నెట్టింట వైరల్ గా మారింది. మరి ఈ సినిమాతో ప్రభాస్ ఎలాంటి విజయాన్ని అందుకుంటాడో చూడాలి.



# చరణ్ ను ఫాలో అవుతున్న రామ్



తెలుగు సినిమా హీరోల ట్యాగ్ అప్పుడప్పుడు మారుతూ ఉండటం చాలా సందర్భాల్లో చూస్తూనే వచ్చాం. హీరో కెరీర్లో బాగా పైకి ఎదిగినప్పుడో లేదంటే భారీ హిట్ అందుకున్నప్పుడో, ఆ స్థాయికి తగ్గట్టు కొత్త ట్యాగ్ ను పెట్టుకోవాలని భావించి, ఆ ఇమేజ్ కు తగ్గ ట్యాగ్స్ ను పెట్టుకుంటారు. అయితే ఆ ట్యాగ్స్ ను ఆడియన్స్ అన్నీ సందర్భాల్లో యాక్సెప్ట్ చేయాలని లేదు. గ్లోబల్ స్టార్ నుంచి మళ్లీ మెగా పవర్ స్టార్ చరణ్ ఆర్ఆర్ఆర్ సినిమాతో ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు తెచ్చుకున్న రామ్ చరణ్ ఆ సినిమా తర్వాత తన పేరుకు ముందు గ్లోబల్ స్టార్ అనే కొత్త ట్యాగ్ ను తగిలించుకుని, పాత ట్యాగ్ అయిన మెగా పవర్ స్టార్ ను పక్కన పెట్టారు. కానీ చరణ్ గ్లోబల్ స్టార్ అనే ట్యాగ్ తో చేసిన ఆచార్య, గేమ్ ఛేంజర్ సినిమాలు ఫ్లాపవడంతో ఆ ట్యాగ్ పై నెట్టింట చాలా విమర్శలొచ్చాయి. దీంతో తన నెక్స్ట్ మూవీ కోసం చరణ్ తన పాత ట్యాగ్ అయిన మెగా పవర్ స్టార్ గానే ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు.



ఉస్తాద్ ను వద్దనుకుంటున్న రాపో ఇప్పుడు చరణ్ ను చూసి మరో యంగ్ హీరో కూడా అదే బాట పడుతున్నట్టు తెలుస్తోంది. అతను మరెవరో కాదు, టాలెంటెడ్ హీరో రామ్ పోతినేని. టాలీవుడ్ ఎనర్జిటిక్ స్టార్ గా మంచి పేరు, గుర్తింపు తెచ్చుకున్న రామ్, ఇస్మార్ట్ శంకర్ సినిమా బ్లాక్ బస్టర్ తర్వాత తన ట్యాగ్ ను ఉస్తాద్ గా మార్చుకున్నారు. ఎనర్జిటిక్ స్టార్ నుంచి ఉస్తాద్ గా మారినప్పటి నుంచి రామ్ ఇప్పటివరకు హిట్ ను అందుకున్నది లేదు. పైగా ఆడియన్స్, ఫ్యాన్స్ కూడా రామ్ ను ఉస్తాద్ అనే దానికంటే ఎనర్జిటిక్ స్టార్ అని పిలుచుకోవడానికే ఆసక్తి చూపారు. అందుకే ఇప్పుడు రామ్ తిరిగి తన పాత ట్యాగ్ కు షిఫ్ట్ అవుతున్నారు.

# దుల్కర్ సల్మాన్..కాంత మూవీ




మాలీవుడ్ స్టార్ దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న సినిమా కాంత పీరియాడిక్ డ్రామా నేపథ్యంలో తెరకెక్కు తున్న ఈ చిత్రాన్ని సెల్వమణి సెల్వరాజ్ డైరెక్ట్ చేస్తున్నాడు. ఈ పాన్ ఇండియా సినిమా నుంచి ఇప్పటికే లాంచ్ చేసిన పోస్టర్, టీజర్‌కు మంచి స్పందన వస్తోంది. ఈ మూవీని నవంబర్ 14న విడుదల చేస్తున్నారు.ఇటీవలే రేజ్ ఆఫ్ కాంత ట్రాక్‌ను విడుదల చేయగా సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది. ఈ సాయంత్రం 4 గంటలకు తొలిమెరుపు ఉండబోతుందని నేడు కొత్త పోస్టర్ లాంచ్ చేశారు. దుల్కర్ సల్మాన్, భాగ్యశ్రీ బోర్సే, సముద్రఖని రోల్స్‌తో డిజైన్ చేసిన పోస్టర్ నెట్టింట వైరల్ అవుతుండగా.. ఇంతకీ ఆ తొలి మెరుపు ఏంటనేది క్లారిటీ రానుంది.